# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ సంపుటి :02 సంచిక :172 ఎడిటర్ వి.శ్రీనివాసరావు గురువారం సెప్టెంబర్ 11 2025


## రాజీనామా ప్రసక్తే లేదు.. ఏం చేసుకుంటారో చేసుకోండి:

### రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు



గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎమ్మెల్యే పదవికి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీనామా చేయబోనని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరేమి చేసుకుంటారో చేసుకోండంటూ తీవ్రంగా స్పందించారు. తన రాజకీయ వైఖరిపై వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.తనను వరుసగా మూడుసార్లు గోషామహల్ నియోజకవర్గ ప్రజలే గెలిపించారని అన్నారు. రాష్ట్రస్థాయి బీజేపీ తనకు ఏ విధమైన మద్దతు ఇవ్వలేదని విమర్శించారు. ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా ఇచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు. తాను చెప్పిన మాటల్లో ఏమైనా తప్పు ఉందా అంటే బీజేపీ కార్యకర్తలను అడిగి తెలుసుకోవచ్చునని అన్నారు.కొంతమంది పార్టీ పెద్దలకు భయపడి ఏమీ అనలేకపోతుండవచ్చునని రాజాసింగ్ అన్నారు. వారికి పదవి భయం ఉండవచ్చునని, కానీ తనకు ఎలాంటి పదవి ఆశ లేదని స్పష్టం చేశారు. తాను చేసే ప్రతి వ్యాఖ్య కార్యకర్తలకు మద్దతుగా ఉంటుందని అన్నారు. తన వైఖరి భిన్నంగా ఉంటుందని రాజాసింగ్ స్పష్టం చేశారు. పార్టీ పెద్దలు ఎప్పుడు తప్పు చేసినా, తాను కచ్చితంగా ఎదురు తిరిగి ప్రశ్నిస్తానని ఆయన వెల్లడించారు. పార్టీ ప్రయోజనాల కంటే ప్రజల శ్రేయస్సే తనకు ముఖ్యమని, అందుకోసం ఎవరితోనైనా పోరాడతానని ఆయన పేర్కొన్నారు.తనకు ఢిల్లీ పెద్దలు తరుచూ ఫోన్ చేసి మాట్లాడుతారని, తనకు అధిష్ఠానం పెద్దల ఆశీర్వాదం ఉందని ఆయన అన్నారు. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతానని వ్యాఖ్యానించారు. తాను ఎప్పటికీ బీజేపీ నేతనేనని, కానీ సెక్యులర్ వాదిని మాత్రం కానని స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో చేరేది లేదని తేల్చి చెప్పారు.పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినందుకు యోగి ఆదిత్యనాథ్ తనకు ఫోన్ చేసి తిట్టారని అన్నారు. తాను చేసే కామెంట్స్ పార్టీపై కాదని, కొందరు నేతలపై మాత్రమే అన్నారు. కార్యకర్తలు ఆందోళన చెందవద్దని, ఢిల్లీ పెద్దలు పిలిస్తే వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. కిషన్ రెడ్డి తన పదవికి రాజీనామా చేస్తే తాను కూడా చేస్తానని చెప్పారు

## సీఎం చంద్రబాబు మాటలను వక్రీకరించారు



వైసీపీ ఫేక్ వీడియోలతో విష ప్రచారానికి పాల్పడుతోందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులను హెచ్చరించినట్టుగా ఆయన మాటలనే వక్రీకరించి ఒక నకిలీ వీడియోను సృష్టించారని మండిపడ్డారు. ఒక ముఖ్యమంత్రి మీడియా ముఖంగా మాట్లాడిన మాటలనే ఎడిట్ చేసి దుష్ప్రచారం చేయడం వైసీపీ నేతల తీరుకు నిదర్శనమని అన్నారు.కేవలం ముఖ్యమంత్రి ప్రసంగం విషయంలోనే కాకుండా యూరియా, ప్రభుత్వ పథకాలు వంటి పలు అంశాలపై కూడా వైసీపీ క్రిమినల్స్ ఫేక్ ప్రచారాలు, నకిలీ ఆందోళనలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు వైసీపీ అనే విష సర్పం కోరలు పీకేశారని, అయినా ఆ పార్టీ తన బుద్ధి మార్చుకోకుండా ప్రతిక్షణం విషం కక్కుతూనే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోరలు పీకేసిన పాము కూడా కాటేయాలని చూస్తుందనే విధంగా వైసీపీ ప్రవర్తన ఉందని ఆయన వ్యాఖ్యానించారు.ఇలాంటి తప్పుడు ప్రచారాలు, ఫేక్ వీడియోల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వాస్తవాలను నిర్ధారించుకోవాలని మంత్రి లోకేశ్ సూచించారు.

## దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే'.. ఈసీ

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే%-%ఎస్ఐఆర్) చేపట్టనున్నట్లు గతంలోనే ప్రకటించిన ఎన్నికల సంఘం.. తాజాగా ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో బుధవారం కీలక సమావేశం నిర్వహించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘాల ప్రధాన అధికారులతో దేశ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మరికాసేపట్లో భేటీ కానున్నారు. బీహార్ లో ఇటీవల ఈ సర్వే చేపట్టి ఓటర్ జాబితాలో పెద్ద సంఖ్యలో అనర్హులను తొలగించిన విషయం తెలిసిందే. ఎన్నికల ముందు ఈ సర్వే చేపట్టడంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. దీనిపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, ఈసీ చర్య రాజ్యాంగబద్ధమేనని ధర్మాసనం సమర్థించింది.రాష్ట్రాల ఎన్నికల సంఘం అధికారులతో జరగనున్న సమావేశంలో ఈసీ సీనియర్ అధికారులు ఎస్ఐఆర్‌పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు సమాచారం. బీహార్ లో ఈ విధానాన్ని అమలు చేసిన తీరును ఆ రాష్ట్ర ఎన్నికల అధికారి వెల్లడించనున్నారు. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. వచ్చే ఏడాది తమిళనాడు, బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివర్లోనే దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది




## డిప్యూటీ సీఎం ఫొటో పెట్టొద్దని ఎక్కడుంది?..

### -పిటిషనర్‌ను ప్రశ్నించిన ఏపీ హైకోర్టు

-ప్రభుత్వ కార్యాలయాల్లో పవన్ ఫొటో ఏర్పాటుపై ఏపీ హైకోర్టులో పిటిషన్

2

-పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పు

-వ్యాజ్యం వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని అభిప్రాయం

-కోర్టులను రాజకీయ వేదికలుగా మార్చవద్దని తీవ్ర వ్యాఖ్యలు

-డిప్యూటీ సీఎం ఫొటో ఏర్పాటుపై నిషేధం లేదని స్పష్టీకరణ



## జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలి



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో సర్వే చేయిస్తున్నామని, ఈ నియోజకవర్గంలో పరిస్థితి బాగుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కొన్ని బస్తీల్లో వెనుకంజలో ఉన్నామని, అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో ఉప ఎన్నిక ఉంటుందని చెప్పారు.మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. ఈ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటుకు రూ. 5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లడం లేదని, కానీ పేదల బస్తీలకు వెళ్లి కూలగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు ఉంటే తొలగించాలని కేటీఆర్ అన్నారు. ఓటరు జాబితాలో పేరు లేకుంటే చేర్చాలని సూచించారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయా అని విమర్శించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో సత్తా చాటాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి లేరని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని ఆకాంక్షించారు.మాగంటి సునీత మాట్లాడుతూ, గోపినాథ్‌లాగే తనకూ కార్యకర్తలు అండగా నిలవాలని కోరారు. గోపినాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఉప ఎన్నికల్లో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఆయన అన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలోనూ ఓట్ల చోరీ..

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లోనూ బీజేపీ ఓట్లను దొంగిలించిందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దేశవ్యాప్తంగా బీజేపీ ఇదే పని చేస్తోందని, 'ఓట్ల దొంగ' వెంటనే గద్దె దిగాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం రాయ్‌బరేలీలో పర్యటించిన ఆయన, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో 'ఇండియా' కూటమి నుంచి క్రాస్ ఓటింగ్ జరగడంపై మీడియా అడిగిన ప్రశ్నకు ఈ విధంగా స్పందించారు.ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌కు అనుకూలంగా 'ఇండియా' కూటమికి చెందిన పలువురు ఎంపీలు ఓటు వేయడం రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. కూటమి ఉమ్మడి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికి అనుకున్న దానికంటే తక్కువ ఓట్లు రావడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అసంతృప్తితో ఉంది. ఈ పరిణామం కూటమిలోని ఐక్యతపై నీలినీడలు కమ్ముకునేలా చేసింది.కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), ఉద్ధవ్ శివసేన, డీఎంకే పార్టీలకు చెందిన కొందరు ఎంపీలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మహారాష్ట్ర నుంచే ఏకంగా 7 ఓట్లు ఎన్డీయే అభ్యర్థికి వెళ్లినట్లు సమాచారం. వీరిలో నలుగురు కాంగ్రెస్ ఎంపీలు, ముగ్గురు ఉద్ధవ్ సేన ఎంపీలు ఉన్నారని ప్రచారం జరుగుతోంది.మరోవైపు, ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన వ్యక్తి కావడంతో కొందరు డీఎంకే ఎంపీలు కూడా ప్రాంతీయ అభిమానంతో ఆయనకే ఓటు వేసి ఉండవచ్చని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ క్రాస్ ఓటింగ్ వ్యవహారంపై కూటమిలో తీవ్ర చర్చ జరుగుతుండగా, దీనిపై అంతర్గత విచారణ జరిపి బాధ్యులను గుర్తించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించినట్లు తెలుస్తోంది.





2

## చిచ్చు పెట్టడం కాదు..ఢిల్లీ వెళ్లి నిధులు తేండి:

-బీజేపీకి డీకే శివకుమార్ సవాల్

# 'సూపర్ సిక్స్' సూపర్ హిట్ అనడం సిగ్గుచేటు:

ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండానే 'సూపర్ హిట్' అని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని, ప్రజలను నవ్వించే చర్య అని ఆమె ఘాటుగా విమర్శించారు. విజయవాడలో ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆరోపించారు.
రాష్ట్రంలోని 50 లక్షల మంది నిరుద్యోగుల్లో కనీసం ఒక్కరికైనా రూ. 3,000 భృతి అందిందా? అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని నిలదీశారు. పరిశ్రమలు స్థాపించకుండానే ఒప్పందాలు చూపి ఉద్యోగాలు సృష్టించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు ఇవ్వకుండానే సూపర్ సిక్స్ విజయవంతమైందని ఎలా చెబుతారని ఆమె ప్రశ్నించారు.
ఇతర కీలక హామీల అమలు తీరును కూడా షర్మిల తప్పుబట్టారు. "ప్రతి నెలా మహిళలకు రూ. 1,500 ఇస్తామన్న హామీని గాలికొదిలేశారు. రైతుల విషయంలోనూ ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తోంది. కేంద్రం ఇచ్చే రూ. 6,000కు అదనంగా ఇస్తామని చెప్పి, ఇప్పుడు కేవలం 44 లక్షల మంది రైతులకే రూ. 7,000 అందిస్తూ, దాదాపు 30 లక్షల మందికి కోత పెట్టారు" అని విమర్శించారు. అలాగే, 'తల్లికి వందనం' పథకంలో కూడా 87 లక్షల మంది విద్యార్థులకు గాను 20 లక్షల మందికి లబ్ధిని దూరం చేశారని ఆమె పేర్కొన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్న హామీపైనా స్పష్టత కొరవడిందని అన్నారు.ఇవే కాకుండా, ఏటా జాబ్ క్యాలెండర్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛను, వ్యవసాయ సబ్సిడీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ చెల్లింపులు, పెట్రోల్-డీజిల్ ధరల తగ్గింపు వంటి కీలక హామీల ఊసే లేదని షర్మిల గుర్తు చేశారు. గోరంత చేసి కొండంత ప్రచారం చేసుకోవడం కూటమి ప్రభుత్వానికే చెల్లిందని విమర్శించారు. ఇప్పటికైనా ఈ హామీల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

# చిచ్చు పెట్టడం కాదు.. ఢిల్లీ వెళ్లి నిధులు తేండి:

కర్ణాటకలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరింది. ప్రజలను విడదీసి, మత విద్వేషాలతో చిచ్చు పెట్టడమే బీజేపీ నేతల పని అని, వారికి రాష్ట్ర అభివృద్ధిపై ఏమాత్రం శ్రద్ధ లేదని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా విమర్శించారు. దమ్ముంటే ఢిల్లీ వెళ్లి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల అనుమతులు తీసుకురావాలని ఆయన సవాల్ విసిరారు. శివకుమార్ వ్యాఖ్యలపై ప్రతిపక్ష నేత ఆర్. అశోక అంతే ఘాటుగా బదులిచ్చారు.
మీడియాతో మాట్లాడిన శివకుమార్, బీజేపీ నేతల తీరుపై మండిపడ్డారు. "బీజేపీ నేతలు రాజకీయాలు చేయడం తప్ప ఇంకేం చేస్తారు? మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టడం, ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం వారికి అలవాటుగా మారింది. వారికి నిజంగా రాష్ట్రంపై ప్రేమ ఉంటే ఢిల్లీ వెళ్లి రాష్ట్రానికి రావాల్సిన పన్నుల వాటా, ఉపాధి హామీ నిధులు తీసుకురావాలి. మేకెదాటు, మహదాయి సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు సాధించాలి" అని సవాల్ విసిరారు.
మద్దూరులో గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన రాళ్ల దాడి ఘటన గురించి విలేకరులు ప్రశ్నించగా, తాను రాష్ట్రం బయట ఉన్నందున పూర్తి వివరాలు తెలియవని, సమాచారం లేకుండా స్పందించనని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే సతీశ్ సైల్ అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. కేవలం కాంగ్రెస్ నేతలను ఇబ్బంది పెట్టేందుకే ఇలాంటి దాడులు చేస్తున్నారని ఆరోపించారు. 2010 నుంచి విచారణలో ఉన్న కేసులో ఇప్పుడు అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.
డీకే వ్యాఖ్యలకు అశోక కౌంటర్
డీకే శివకుమార్ వ్యాఖ్యలపై ప్రతిపక్ష నేత ఆర్. అశోక తీవ్రంగా స్పందించారు. "అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ నేతలకు ఐదేళ్లు ఏ పనీ లేదు. ఇప్పుడు కర్ణాటకలో వాళ్లు అధికారంలో ఉండేది మరో రెండేళ్లే. వాళ్లు ఎన్ని ప్రకటనలైనా చేసుకోనివ్వండి. రెండేళ్ల తర్వాత బీజేపీ నేతృత్వంలో ప్రభుత్వం వస్తుంది, అప్పుడు కాంగ్రెస్ నేతలకు మేమే పని చెబుతాం" అంటూ ఆయన ఘాటుగా బదులిచ్చారు.
ఇదిలా ఉండగా, గ్రేటర్ బెంగళూరు అథారిటీ (జీబీఏ) కింద ఏర్పడిన కొత్త మున్సిపాలిటీలకు మంత్రులను నియమించడంపై డీకే స్పందించారు. మంత్రులు కేవలం తమ నియోజకవర్గాలకే పరిమితం కాకుండా, మొత్తం జిల్లా బాధ్యతలు చూడాలని, పార్టీ బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు

# డిప్యూటీ సీఎం ఫొటో పెట్టొద్దని ఎక్కడుంది?..

ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫొటోను ఏర్పాటు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) ఏపీ హైకోర్టు తోసిపుచ్చింది. ఈ పిటిషన్ రాజకీయ దురుద్దేశంతో వేసినట్లుగా ఉందని అభిప్రాయపడిన న్యాయస్థానం, దానిని కొట్టివేస్తున్నట్లు బుధవారం స్పష్టం చేసింది. డిప్యూటీ సీఎం ఫొటో పెట్టకూడదని చెప్పేందుకు చట్టపరమైన నిబంధనలు ఎక్కడ ఉన్నాయని ఈ సందర్భంగా ధర్మాసనం పిటిషనర్‌ను ప్రశ్నించింది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ వ్యాజ్యంపై విచారణ చేపట్టింది.
ప్రభుత్వ కార్యాలయాల్లో పవన్ కల్యాణ్ ఫొటో ప్రదర్శనకు చట్టబద్ధమైన అనుమతులు లేవని, దీనిపై ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానం రూపొందించే వరకు ఆ ఫొటోలను తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని రైల్వే విశ్రాంత ఉద్యోగి వై. కొండలరావు ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఇందులో సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శితో పాటు, పవన్ కల్యాణ్‌ను కూడా వ్యక్తిగత హోదాలో ప్రతివాదిగా చేర్చారు.విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిజమైన ప్రజా ప్రయోజనాలు ఉన్న వ్యాజ్యాలను మాత్రమే న్యాయస్థానాలు పరిగణనలోకి తీసుకుంటాయని స్పష్టం చేసింది. రాజకీయ లక్ష్యాలను సాధించుకోవడానికి కోర్టులను ఒక వేదికగా మార్చుకోవడం సరైన పద్ధతి కాదని హితవు పలికింది. సమాజానికి మేలు చేసే అంశాలపై దృష్టి సారించాలని, అనవసర వ్యాజ్యాలతో కోర్టు సమయాన్ని వృథా చేయవద్దని సూచిస్తూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

# పచ్చి రొట్టె ఎరువులు వాడమ వలన రసాయనిక ఎరువులు తగ్గించాలి.

హనుమంతునిపాడు మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలలో రైతులకు అవగాహన సమావేశాలు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులు అయిన మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి మంచికంటి రంగ సుబ్బరాయుడు, తాసిల్దార్ షేక్ నాగుల్ మీరా, వ్యవసాయ అధికారి వనమా రవికుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి గోపికృష్ణ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ సెక్రటరీ, గ్రామ రెవెన్యూ అధికారి మరియు రైతు సేవ కేంద్ర సిబ్బంది తో కలిసి నిర్వహించడం జరిగినది.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి నమూనా పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించుకుంటూ వీలైనంతవరకు రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రియ ఎరువులు,30 రకాల పచ్చి రొట్ట ఎరువులు,జీవన ఎరువులతో భర్తీ చేయాలని సూచించారు. అధిక రసాయన ఎరువుల వాడకం వలన పంటలలో చీడపీడల ఉధృతి పెరిగి, దిగుబడులు తగ్గి రైతులు నష్టపోతున్నారన్నారు. సాధారణ యూరియాకి బదులుగా నానో యూరియా వాడుకున్నట్లయితే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని ఎరువులు సరిపడా అందుబాటులో ఉన్నాయి కాబట్టి రైతులు కంగారు పడి ముందస్తుగా ఎరువులను కొనుగోలు చేయవద్దు అని సూచించారు. అలాగే ఈ సంవత్సరం నల్ల బర్లి పొగాకు ఎట్టి పరిస్థితులలో కూడా సాగు చేయకూడదు అని తెలియజేశారు. ప్రైవేటు కంపెనీల నుండి ఖచ్చితమైన అగ్రిమెంట్ ఉంటేనే రైతులు తెల్ల బర్లీ పొగాకు సాగు చేసుకోవచ్చున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ఈ విషయాలను రైతులు




తప్పక పాటించాలని తెలియజేశారు. ఈ గ్రామస్థాయి సమావేశాలలో పలు గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు

# కందుకూరులో కదం తొక్కిన రైతు పోరు బాట

కందుకూరు,
మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కందుకూరు నియోజకవర్గం లో వైసీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో రైతులకు అండగా సబ్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కోసం ఎరువుల కోసం రైతులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే చంద్రబాబు ప్రభుత్వం ముద్దు నిద్రపోతుంది ఆ సమస్యలను రైతులతో కలిసి అధికారులు దృష్టికి తీసుకువెళ్లడానికి వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రైతుల సంక్షోభం ఉంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు గాని వ్యవసాయ మంత్రిగా అచ్చం నాయుడు గాని ఏమాత్రం చీమకుట్టినట్టైనా లేదు . రైతులు క్యూలో నిలబడితే దాన్ని బఫే భోజనంతో పోల్చిన అచ్చం నాయుడు అసలు మంత్రి పదవిలో కొనసాగించేందుకు అర్హుడేనా? రైతుల ఇబ్బందులు ఉంటే ఆయనకు భోజనం గుర్తు రావడం దౌర్భాగ్యం. చేసిన తప్పిదాలకు లెంపలేసుకుని రైతులకు క్షమాపణ చెప్పాల్సింది పోయి కష్టాలు వారి పట్ల మానవత్వం చూపించాల్సింది పోయి.. ఇంకా అవమానపరచడం దారుణం. రాష్ట్రానికి వచ్చిన ఎరువుల్లో అధిక భాగం ప్రైవేటుకు మళ్ళించడం వల్లే ఈ సమస్య వచ్చిందని



అచ్చం నాయుడే స్వయంగా చెప్పాడు.సహజంగా రాష్ట్రాన్ని కేటాయించిన ఎరువులను 50 శాతం ప్రభుత్వము ఆధీనంలోని మార్క్ ఫెడ్ కు 50% ప్రైవేటుకు కేటాయిస్తారు. ఈ ఎరువులను మార్కెట్ యార్డుల ద్వారా పిఎసిఎస్ లు, ఏపీవోల ద్వారా పంపిణీ చేస్తారు. ప్రైవేటు కేటాయించిన ఎరువులను ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు పంపిణీ చేస్తారు. పద్ధతి ప్రకారం ఇలా జరుగుతుంది. మరి అలా కాకుండా మార్క్ ఫెడ్ ఇవ్వాల్సిన 50% ఎరువులను తగ్గించి ప్రైవేటు కేటాయించడం అత్యంత దుర్మార్గం. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇద్దరూ కూడా రాష్ట్రంలో ఎరువుల కొరత లేదని గతంలో కన్నా ఎక్కువే ఇచ్చామని చెప్తున్నారు గతంలో కన్నా యూరియా సహా ఎరువులు ఇస్తే రైతులకు ఎందుకు దొరకడం లేదు అన్నారు. సాగు విస్తీర్ణం కూడా ఈ ఖరీఫ్ సీజన్లో తగ్గినప్పుడు ఎరువుల లభ్యత ఎందుకు లేదు. ఈ విషయాలు చూస్తుంటే ఎరువులను బ్లాక్ తరలించి సొమ్ము చేసుకున్నారని సులభంగా అర్థం చేసుకోవచ్చు. సమస్య ప్రైవేటు వ్యక్తుల నుంచి వస్తుందని అనుకున్నప్పుడు వెంటనే ప్రభుత్వ విభాగమైన మార్క్ ఫెడ్ కు కేటాయింపులు ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు. మా ప్రభుత్వంలో పెట్టిన గ్రామ వార్డు సచివాలయాలు ఆర్బికేల సిబ్బంది ప్రతి గ్రామాలలోనూ ఉన్నారు కదా వారి సేవలను ఎందుకు వాడుకోలేదు. గతంలో మేము చేసినట్టుగా ఆర్బికేల ద్వారా ఎరువుల పంపిణీ ఎందుకు చేపట్టలేదు. రైతులకు చేదోడుగా నిలిచే ఆర్బికేల వ్యవస్థను నాశనం చేశారు ఉచిత పంటల బీమాకు పాతర వేశారు.ఏ సీజన్లో పంట నష్టం వస్తే అదే సీజన్లో ముగిసే లోపు ఇచ్చే ఇన్ పుట్ సబ్సిడీ మరుసటి సీజన్ లోగా ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్ అనేక ను అందించే పద్ధతిని ధ్వంసం చేశారు. రైతులకు సున్నా వడ్డీ పథకాన్ని ఎత్తివేశారు. రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. యూరియా సహా ఎరువులను కొరత లేకుండా చూడాలి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నలుమూలల నుండి రైతులు, నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్సీపి అభిమానులు పాల్గొన్నారు



# ఎంపీ ఈటల రాజేందర్ కు అభినందన సభ

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, శుభోదయం న్యూస్, సెప్టెంబర్ 10: నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ప్రతినిత్యం ఆలోచన చేసేది మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా, మనదేశంలో ఉన్న యువశక్తి వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడడానికి సపోర్టుగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం 6వ వార్డులో ఎంపీ ఈటల రాజేందర్ గారికి సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ ఈటలతో పాటు భానుక నర్మద మల్లికార్జున్ ను ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలోని 6వ వార్డు కార్తీక్ ఎన్క్లేవ్ లో, కంటోన్మెంట్ నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జున్ తో కలిసి, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పర్యటించారు. కాలనీలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ... బోర్డు నిధులతో భానుక నర్మదా మల్లికార్జున్ రోడ్లు, తాగునీటి పైప్ లైన్, వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని త్వరలోనే డ్రైనేజ్ సమస్యను తీరుస్తామని పేర్కొన్నారు. కాలనీవాసులు సొంత నిధులు 13 లక్షల రూపాయలతో పార్కులు ఏర్పాటు చేసుకున్నందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో రాధాకృష్ణ గారు గెలుపొందారు. ఇది దక్షిణ భారత దేశానికే గర్వకారణమని అన్నారు. రాధకృష్ణ అకుంటిత దీక్షతో, నిబద్ధతో పనిచేసే వ్యక్తి అని, ఆయన మనదగ్గర గవర్నర్ గా కూడా పనిచేశారనీ, ?ఆయన గెలుపు ప్రకాస్వామ్య పరిపుష్టికి నాంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దాం

## - పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న ఆదం సంతోష్




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 10: ఈ నెల 19న రవీంద్రభారతిలో దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులు కోరారు. మంగళవారం సికింద్రాబాద్ లోని ఆదం సంతోష్ కార్యాలయంలో దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ మహాసభల పోస్టర్ ను, దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులు మాట్లాడుతూ... గత పది ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 19న రవీంద్ర భారతిలో జరిగే రాష్ట్ర 10వ మహాసభలను నిర్వహిస్తున్నమని, రాష్ట్రంలో ఉన్న దళిత జర్నలిస్టులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, కార్యవర్గ సభ్యులు యాదగిరి, రఘురాజు, శ్రీకాంత్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి రెండూ సూపర్ హిట్ చేస్తాం

ప్రజలకు న్యాయం చేయడమే తమ ఏకైక ధ్యేయమని స్పష్టం చేశారు. "మాకు ఈ ధ్యాస తప్ప వేరే ధ్యాస లేదు. ప్రజల భవిష్యత్తే మాకు ముఖ్యం" అని ఆయన అన్నారు. ఒక ఎమ్మెల్యే, కార్యకర్త లేదా అధికారి తప్పు చేసినా, ఆ చెడ్డపేరు ప్రభుత్వానికే వస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.రాష్ట్రానికి మంచి చేయాలనే తమ సంకల్పానికి కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని చంద్రబాబు తెలిపారు. ఈ సహకారానికి ప్రధానమంత్రి మోదీకి ఆయన వేదికగా ధన్యవాదాలు తెలియజేశారు. మూడు పార్టీల కార్యకర్తలు కాలర్ ఎగరేసుకుని తిరిగేలా పాలన అందిస్తామని, ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. ఐకమత్యంతో కలిసికట్టుగా ఉంటేనే బలం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.పేదరికం లేని సమాజం కోసం తన శక్తిమేర శ్రమిస్తానని, 'హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' సాధనే తన లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండూ సూపర్ హిట్ అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. "వైకుంఠపాళి ఆట వద్దు. నిరంతర పాలనతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ 1 స్థానానికి తీసుకెళ్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.తాను 47 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యానని చంద్రబాబు అన్నారు. రామరాజ్యం లాంటి పాలన ఇచ్చే బాధ్యత తనది, పవన్ కల్యాణ్‌ది అన్నారు. ప్రజల కోసం పని చేస్తున్నామని, అన్నీ చేస్తామని, సహకారం కావాలని కోరారు. కలిసి పోటీ చేశాం.. కలిసి గెలిచాం.. కలిసి పని చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ప్రజల దీవెనలతో ఈ హిట్ కాంబినేషన్ కొనసాగుతోని అన్నారు

# ఓఎన్జీసీకి వ్యతిరేకంగా ధర్నా నిర్వహిస్తాం

ఆలమూరు, ఓఎన్జీసి సంస్థ తమతో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయకుండా నిర్మాణాలు చేపడుతున్న ఓఎన్ జిసి సంస్థ రైతు వ్యతిరేక కార్యకలాపాలకు నిరసనగా ఓఎన్జీసి మండపేట జిసిఎస్ పరిధిలో గల రైతులందరూ శుక్రవారం భారీ ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఓఎన్జీసి సంస్థ గత సంవత్సరం అక్టోబర్ 15న అధికారుల సమక్షంలో భూసేకరణలో భాగంగా 15 ఎకరాల 52 సెంట్లు భూమి కొనుగోలు నిమిత్తం తమతో ఒప్పందం చేసుకుందని రైతులు తెలియజేశారు. అయితే ఇప్పటివరకు తమకు ఏ విధమైన చెల్లింపులు చేయకుండా, ఒప్పందంలో అంశాలను అమలు చేయకుండానే సదరు భూమిలో ఓఎన్జీసి తన నిర్మాణాలను చేపడుతుందన్నారు.రైతులని ఇబ్బంది పెడుతూ వారికి అమలు చేయవలసిన భూ కొనుగోలు లావాదేవీలు అమలుచేయడం లేదన్నారు. కనుక ఓఎన్జీసి రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 12వ తేదీ నుండి ధర్నా కార్యక్రమం చేపడతామని రైతులు హెచ్చరించారు. ఈ ధర్నాలో ఓఎన్జీసి వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులందరూ తమకు మద్దతు పలుకుతారని తెలిపారు. ఈ ధర్నాకు తమకు పూర్తిగా సహకరించాలని కోరుతూ రైతులు తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు, ఎస్సై జి నరేష్ లకు మంగళవారం వినతి పత్రాలు అందజేశారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

## గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.ఎస్. డి.రాజు ఆధ్వర్యంలో...

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా నందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె. ఎస్. డి.రాజు ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రోగ్రాం ఆఫీసర్ కె.ఎస్. డి.రాజు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తి వారి జీవనాధారం 1940-44 మధ్య కాలంలో విసునూరు దేశముఖ్ రామ చంద్రారెడ్డి మరియు రజాకార్ల అరాచకాలపై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది. ఈ భూమి నాది పండించిన పంట నాది తీసుకెళ్లడా నికి దొర ఎవ్వడు నా ప్రాణం పోయాకే ఈ పంట భూమి మీరు దక్కించుకోగలరనిఅంటూమాటల్ని తూటాలుగా మలుచుకొని తెలంగాణ సాయుధ రైతాంగ



పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రధాన భూమిక వహించిందని,చాకలి ఐలమ్మ పోరాట పటిమను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళా కళాశాల పేరును వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంగా నామకరణ చేశారని చాకలి ఐలమ్మ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు వర్ధంతి కార్యక్రమంలో లెక్చరర్లు శ్రీదేవి, రాఘవేంద్ర, జయరాజు, ఆయేషా, భరత్ కుమార్,సుప్రజా,నాన్.టీచింగ్ సిబ్బంది గోపాల్, మోహన్, నరసింహులు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ప్రజాసేవే నా జీవన లక్ష్యం

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

గుమ్మడిదల, (శుభోదయం న్యూస్) : ప్రజలకు అండగా నిలిచి సేవలు అందించడమే తన జీవిత లక్ష్యమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తన జన్మదినం సందర్భంగా ఉమ్మడి జిన్నారం మండలంలోని ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ వేదపండితులు ఘనంగా పూజలు జరిపి గోవర్ధన్ రెడ్డికి ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ప్రాంగణ భక్తిశ్రద్ధలతో సందడిగా మారింది.

ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన ధ్యేయమని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ వారి అభ్యున్నతి కోసం కృషి చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై పనిచేయడం ద్వారానే నిజమైన నాయకత్వం సాధ్యమవుతుందని, ప్రజా నమ్మకం నిలబెట్టుకోవడమే తన పెద్ద కర్తవ్యమని స్పష్టం చేశారు.



కార్యక్రమంలో ఉమ్మడి జిన్నారం మండల ప్రముఖ నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రామగుండం కార్పొరేషన్ 22వ డివిజన్ అయోధ్య నగర్ లోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్

రామగుండం మండలం, రిపోర్టర్ - (శుభోదయం న్యూస్): రామగుండం కార్పొరేషన్ 22వ డివిజన్ అయోధ్యనగర్ లోని స్థానిక ప్రజలను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను ఆరా తీశారు రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడిన వారు, వీధి రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, మౌలిక వసతులు, పబ్లిక్ హెల్త్ మరియు తాగునీటి సరఫరా వంటి సమస్యలను వ్యక్తి గతంగా విని వాటిని గమనించి, తక్షణమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా అయోధ్యనగర్ డివిజన్ లో ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనులపై వివరాలు తెలియ జేసి, భవిష్యత్తులో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ప్రజల అంచనాలకు అను గుణంగా పనులు పూర్తి చేసే బాధ్యత తమదేనని అన్నారు. ప్రజల అభ్యర్థనలను ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో చర్చించి వేగవంతంగా పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రామగుండం ప్రజల అభివృద్ధి, సంక్షేమం, శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని శ్రీమతి మనాలి ఠాకూర్ పునరుద్ఘాటించారు.

## నేత్ర దానం చేసిన దేసు వెంకట రమణయ్య

కందుకూరు,

తన మరణానంతరం నేత్ర దానంతో నలుగురు అంధులకు చూపును ప్రసాదించి వారి కళ్లలో వెలుగులు నింపాడు వెంకట రమణయ్య.కందుకూరు పాత బ్యాంకు బజారుకు చెందిన దేసు వెంకట రమణయ్య మంగళవారం ఉదయం 4:00లకు మరణించారు. ఆయన ఆశయం మేరకు వారి కుటుంబ సభ్యులు కందుకూరు సక్షమ్ సంస్థను సంప్రదించారు. నెల్లూరు ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి నిపుణులు సునీల్ వెంకట రమణయ్య నేత్రాలు సేకరించారు. ఈ సందర్భంగా సక్షమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ కార్నియా అంధత్వం తో బాధపడే వారికి చూపునిచ్చే అద్భుతమైన దానం నేత్రదానం అన్నారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

రామచంద్రపురం : (శుభోదయం న్యూస్)

రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ బాలవిహార్ పార్క్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద స్థానిక కాంగ్రెస్ నాయకులు,రజకులతో కలిసి రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ నివాళులర్పించారు. మాట్లాడుతూ,తెలంగాణ తొలి భూపోరాట వీరవనిత,నిజాం రజాకార్ల,అరాచకాలకు,నిరంకుశత్వానికి,బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అని తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మపాత్ర,వెలకట్టలేనిదన్నారు.బడుగు జీవుల అస్థిత్వాన్ని పరిరక్షించడానికి బందుకులు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు.ఆమె స్ఫూర్తితో మనమంతా ముందడుగు వేయాల్సిన ఆవశ్యకత,ఉందన్నారు.వారితో ఆత్మ కమిటీ డైరెక్టర్ కావాలి నగేష్,మాజీ ఏఎంసి డైరెక్టర్ ఐలాపూర్ ఐలేష్,పీటర్ పాల్స్,మైనారిటీ అధ్యక్షులు హబీబ్ జానీ,శాంతమ్మ,నవీన్ గౌడ్,బైకన్ నవీన్ యాదవ్,రాంజీ,చాకలి నర్సింహ,చాకలి శ్రీను,నర్సింహ,హన్మంతు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు, (శుభోదయం న్యూస్): గడిలపై గళమెత్తి,తెలంగాణ రాష్ట్రంలో భూ పోరాటానికి నాంది పలికి,మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించి మహిళా చైతన్యానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ పేరును హైదరాబాదులోని మహిళా విశ్వవిద్యాలయానికి నామకరణం చేశారని గుర్తు చేశారు. వారి వారసులకు సైతం సముచిత గౌరవం కల్పించారని పేర్కొన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనుల అనంతరం పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై అతి త్వరలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకటేష్, శంకర్, రజక సంఘం అధ్యక్షుడు మహేష్, తదితరులు పాల్గొన్నారు.






## తహసీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు.!!

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్

(శుభోదయం న్యూస్) : బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటాన్నికి తహసిల్దార్ మల్లికార్జున్, నాయబ్ తాసిల్దార్ అజిత్, ఆర్ఐలు రామక్రిష్ణ, శ్రీను,సిబ్బందితో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత.తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్యశాలి.2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించడం జరుగుతుంది అన్నారు.

## పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి/ షాదీ మూరక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్

(శుభోదయం న్యూస్) : బుదవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి, ధరూర్ మండలం పరిధిలోని వివిధ గ్రామానికి ఆడపడుచులకు కళ్యాణి లక్ష్మి/ షాదీమూరక్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ చేతులమీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగినది.

ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచుల కోసం సీఎం రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి పథకం పెళ్లిళ్లకు కానుకగా 1లక్ష 116 రూపాయలను అందించడం జరుగుతుంది. కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కుల పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. మహిళలు ఈ కళ్యాణలక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ , జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జి. వేణుగోపాల, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప మాజీ కౌన్సిలర్స్, నరహరి శ్రీనివాసులు, శ్రీను ముదిరాజ్, నరహరి గౌడ్, నాయకులు గోవిందు నాగులు యాదవ్, రిజ్వాన్ సుదర్శన్, గోపాల్ రెడ్డి గంట రమేష్ రామాంజనేయులు , లక్ష్మన్న నాగేంద్ర యాదవ్, సంగాల నర్సింహులు, కొత్త గణేష్ శేఖర్ రెడ్డి, కిరణ్, జనార్ధన్, వీరేష్, నాగార్జున్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి తండ్రి కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సహాయం...




గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్

(శుభోదయం న్యూస్) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో ఇటీవల రిజర్వాయర్లు చేపలు పట్టడానికి వెళ్లి రిజర్వాయర్ లో మునిగి మరణించిన దుబ్బంబాయి రాముడు సంధ్య పిల్లలకు బుధవారం గద్వాల మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో జర్నలిస్టు రామాంజనేయులు ఆధ్వర్యంలో చిన్నారులకు దాతల ద్వారా సేకరించిన 28,000 నగదు, నిత్యావసర సామాగ్రి బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా రామాంజనేయులు అనేకమంది అభాగ్యులకు అండగా నిలుస్తూ వారిని ఆదుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అలాగే డీలర్ పద్మా రెడ్డి, రైస్ మిల్ శ్రీనివాసులు మరియు ఫోటోగ్రాఫర్ శేఖర్ ఒక్కో బియ్యం ప్యాకెట్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, పద్మా రెడ్డి, సీనియర్ జర్నలిస్టు ముకుందరావు, ఆంధ్రప్రభ రిపోర్టర్ దామ లక్ష్మీనారాయణ, ఫోటోగ్రాఫర్ శేఖర్, మీనిగ ఆంజనేయులు, పాముల నాగరాజు, గోపాల్ గ్రామస్తులు పాల్గొన్నారు

# అనగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ

### రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

### పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): గోదావరిఖని పట్టణంలో స్థానిక కోర్ట్ చౌరస్తా చాకలి ఐలమ్మ సర్కిల్ వద్ద గోదావరిఖని రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని ఐలమ్మ స్ఫూర్తితో అణగారిన వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలని అదేవిధంగా ఐలమ్మ పోరాట స్ఫూర్తి చరిత్ర భావితరాలకు తెలిసే విధంగా ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై ముందుకు నడవాలని చాకలి ఐలమ్మ రజక జాతిలో పుట్టినందుకు గర్విస్తున్నామని అదేవిధంగా విసునూరు దొరలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బీజం వేసిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అనిర్వచనీయమని ఇంతటి పోరాట స్ఫూర్తిని భావి తరాలకు తెలిసే విధంగా మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారికి హృదయ పూర్వకంగా రజక జాతి పక్షాన ధన్యవాదాలు



తెలియజేస్తున్నామని అదే విధంగా చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పి మరింత ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి కొండపర్తి సంజీవ్ మాట్లాడుతూ ఐలమ్మ స్ఫూర్తితో ఐక్యంగా ముందుకు సాగుతూ రాబోయే రోజుల్లో రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తూ సమాజంలో మన గౌరవం దక్కే విధంగా ఆత్మగౌరవంగా బ్రతకడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పెద్దపల్లి జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో రజక బిడ్డలకు ఏ కష్టం వచ్చినా ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి బీజేపీ నాయకులు కొండపర్తి సంజీవ్, మాజీ కార్పొరేటర్ ముస్తఫా, గోదావరిఖని పట్టణ రజక సంఘం నాయకులు జనగాం సాయిలు బండి లక్ష్మణ్ బస్తీ పెద్ద మనుషులు గూడెపు రామచందర్, జాలిగం ఐలయ్య, లింగమూర్తి, పోచయ్య, వడ్లూరి దేవయ్య రావుల రమేష్, మామిడి కుమార్, పైడి రాజయ్య, ముక్కెర శ్రీనివాస్, నేరెళ్ల రవీందర్, మామిడి మహేందర్, శంకర్, రాజయ్య, బస్తి పెద్ద మనుషులతో పాటు జిల్లా రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజాలేల్ స్మా ట్రిక్ భారత దేశ పర్యటనను వ్యతిరేకిద్దాం!

### మారణకాండ కు నిరసనగా ఇజ్రాయిల్ తో సంబంధాలన్నింటిని భారత ప్రభుత్వం రద్దు చేసుకోవాలి!!

### ఐ కృష్ణ. ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు, ఈ.నరేష్ సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్):సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ. కేంద్ర కమిటీ పిలుపు లో భాగంగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పైలాన్ చౌరస్తా లో ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మో ట్రిక్ భారతదేశ పర్యటనను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమొక్రసీ. పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ లు మాట్లాడుతూ ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ సెప్టెంబర్ 8 నుండి 10 వరకు భారత దేశాన్ని సందర్శిస్తున్నారు. ఇజ్రాయెల్ గాజా లో మారణ హొమం కొనసాగిస్తున్నప్పటికీ గాజా మరియు వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనియన్లపై దాడులను తీవ్రతరం చేస్తున్నప్పటికీ, ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం మరియు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సిద్ధం కావాలని భారత ప్రభుత్వం ఇజ్రాయెల్ మంత్రిని ఆహ్వానించింది. ఈ సందర్భనను సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తున్నామనీ మరియు సెప్టెంబర్ 10, 2025న ఈ సందర్భనకు వ్యతిరేకంగా నిరసన తెలపాలని ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు విజ్ఞప్తి చేశారు. గాజాలో తక్షణమే శాశ్వత కాల్పుల విరమణ ప్రకటించాలని. గాజాలో మారణ హోమానికి కారణమైన ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు మరియు ఇతర ఇజ్రాయెల్ అధికారుల పై విచారణ చేపట్టాలన్నారు. భారత ప్రభుత్వం. మారణ హోమం ఇజ్రాయెల్ ప్రభుత్వం తో అన్ని సంబంధాల ను రద్దు




చేసు కోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమొక్రసీ జిల్లా నాయకులు ఎం దుర్గయ్య, జీ మల్లేశం, స్థానిక నాయకులు ఎం కొమరయ్య, కే ధర్మేందర్, సదానందం, ఈదునూరి బాబు, ప్రేమ్ కుమార్, తిరుపతి, శ్రీనివాస్, పోచం. తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీ నగర్ సమస్యలపై కంటోన్మెంట్ వాణిలో ఫిర్యాదు

### -కంటోన్మెంట్ వాణి విజయవంతం

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, శుభోదయం న్యూస్, సెప్టెంబర్ 10: కంటోన్మెంట్ నియోజకవర్గం 4వ వార్డు లక్ష్మీ నగర్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు కంటోన్మెంట్ వాణి కార్యక్రమంలో పాల్గొని వివిధ సమస్యలపై దరఖాస్తులను అందజేశారు. లక్ష్మీ నగర్ లోని నిరుపయోగంగా ఉన్న బాత్రూంలను తొలగించి, కమ్యూనిటీ హాల్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, బోర్వెల్ ఏర్పాటు చేయాలని, లక్ష్మీ నగర్ ప్రధాన జంక్షన్ దగ్గర కంచె ఏర్పాటు చేయాలని, లక్ష్మీ నగర్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు కంటోన్మెంట్ వాణి కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు అందజేయడం జరిగిందని, ఎమ్మెల్యే శ్రీ గణేష్, కంటోన్మెంట్ బోర్డు అధికారులు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

మరి అదే విధంగా కాంగ్రెస్ పార్టీ 4వ వార్డు అధ్యక్షుడు దుడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ... ఎమ్మెల్యే శ్రీ గణేష్ సారధ్యంలో కంటోన్మెంట్ వాణి కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. వేలమంది కంటోన్మెంటు వాణి కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలను తెలిపారని, అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

ఎన్నో దశాబ్దాలుగా కంటోన్మెంట్లో సమస్యలు తీష్టవేశాయని, నేడు కంటోన్మెంటు ఎమ్మెల్యే శ్రీ గణేష్ సారధ్యంలో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని, మరి అదే విధంగా 10 సంవత్సరాలలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా రాలేదని రేవంత్ రెడ్డి సర్కార్



వచ్చాక ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వచ్చిందని, కంటోన్మెంటు ప్రాంతంలో 6వేల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని మంత్రులు తెలిపారని, త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఆమె మేరకు నెరవేరుస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 10: ఈ నెల 19న రవీంద్రభారతిలో దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులు కోరారు. బుధవారం అల్వాల్ లోని మహా బోధి పాఠశాలలో తెలంగాణ సంస్కృతి శాఖ చైర్పర్సన్ డాక్టర్ జి.వి వెన్నెల గద్దర్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. మరి అదేవిధంగా ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో చేతుల మీదుగా, వారి నివాసంలో దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఫోరం నాయకులు మాట్లాడుతూ.... పదవ రాష్ట్ర మహాసభలకు హాజరుకావాలని కోరారు. సంస్కృతిక సారధి చైర్మన్ జీ.వి వెన్నెల గద్దర్, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కార్యక్రమాలకు కచ్చితంగా హాజరవుతామని తెలిపారు. దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 19న రవీంద్ర భారతిలో జరిగే రాష్ట్ర 10వ మహాసభలను నిర్వహిస్తున్నమని, రాష్ట్రంలో ఉన్న దళిత జర్నలిస్టులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు గద్దం నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి, రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, కార్యవర్గ సభ్యులు యాదగిరి, రఘురాజు, శ్రీకాంత్, రాయుడు తదితరులు పాల్గొన్నారు.






## పాలకుర్తి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో బాలల హక్కులు మరియు ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

రామగుండం మండలం, రిపోర్టర్ – (శుభోదయం న్యూస్): పాలకుర్తి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర బాల పథకం (మిషన్ వాత్సల్య), సఖి, హబ్, మరియు నాసాముక్త్ భారత్ సంయుక్తంగా బాలల హక్కులు మరియు ఆరోగ్యంపై అవగహన కార్యక్రమం బుధవారం రోజున నిర్వహించడం జరిగిందని తెలిపారు. బాలల పరిరక్షణ అధికారి కనకరాజు మాట్లాడుతూ, బాలలకు విద్య, ఆరోగ్యం,రక్షణ, మరియు సమాన అవకాశాల హక్కులు ఉన్నాయని, వీటిని కాపాడటం ద్వారా వారి సంపూర్ణ వికాసం సాధ్యమని తెలిపారు. బాలికల ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని, సమతుల ఆహారం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడి, విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని వివరించారు. బాలల హక్కులు మరియు ఆరోగ్య సంరక్షణ ద్వారా సురక్షిత, ఉన్నత భవిష్యత్తును నిర్మించవచ్చని ఆయన పేర్కొన్నారు. అలాగే, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మరియు బాలలపై లైంగిక వేధింపులపై అవగహన కల్పించారు. బాలలు ఎదుర్కొనే సమస్యలకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ ఓ.స్వరూప మేడం, ఐ.సీ.పీ ఎస్ సోషల్ వర్కర్ శ్రీనివాస్, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్ సంతోష్, మరియు ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.?

## జోగులాంబ గద్వాలలో విషాదం.. పిడుగు పడి ముగ్గురు రైతులు మృతి...!!

గద్వాల్, జిల్లా ప్రతినిధి –రమేష్ (శుభోదయం న్యూస్) : తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లాలో బుధవారం సాయంత్రం విషాదం చోటు చేసుకుంది. అయిజ మండలం భూంపురం గ్రామంలో పొలంలో పొలం పనులు




చేసుకుంటుండగా పిడుగు పాటుకు ముగ్గురు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఒక యువకుడు ఉన్నారు. మృతులు భూంపురం గ్రామానికి చెందిన పార్వతమ్మ (22) సర్వేస్ (20), సౌభాగ్య (40)ఉన్నారు. గాయాలైన వారిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు స్థానికులు. మృతుల కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నారు. ముగ్గురు చనిపోవడంతో ఆ గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షునిగా పాండురంగ శ్రీనివాసరావు ఎన్నిక

పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షునిగా పిడుగురాళ్ల పట్టణానికి చెందిన పాండురంగ శ్రీనివాసరావు ఈరోజు ఎన్నికయ్యారు. శ్రీనివాసరావు ఇప్పటివరకు పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గా పనిచేసే ఉన్నారు.. గురజాల శాసనసభ్యులు



యరపతినేని శ్రీనివాసరావు ఆశీస్సులతో ఈరోజు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.. శ్రీనివాసరావు ఎన్నిక పట్ల ఆయన ఫ్రెండ్ సర్కిల్ మరియు కూటమి నాయకులు అభినందనలు తెలిపారు.

## దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

### -ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్ ), సెప్టెంబర్ 10 : ఈ నెల 19న రవీంద్రభారతిలో దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులు కోరారు. మంగళవారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ నివాసంలో దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ మహాసభల పోస్టర్ ను దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులు మాట్లాడుతూ... గత పది ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 19న రవీంద్ర భారతిలో జరిగే రాష్ట్ర 10వ మహాసభలను




నిర్వహిస్తున్నమని, రాష్ట్రంలో ఉన్న దళిత జర్నలిస్టులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, కార్యవర్గ సభ్యులు యాదగిరి, రఘురాజు, శ్రీకాంత్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియాపై వైసీపీ చేస్తున్నఫేక్ ప్రచారంపై టీడీపీ ధ్వజం

## -అమరావతి గ్రౌండ్స్ లో మీడియా సమావేశంలో టిడిపి నాయకులు

కనిగిరి, అ :ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అమరావతి గ్రౌండ్స్ నందు టిడిపి నాయకులుమీడియా సమావేశంలో జిల్లా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత ఉందని వైసీపీ ఫేక్ ప్రచారం మాత్రమే చేస్తుందని , రాష్ట్రంలో ఉన్న యూరియా నిల్వలను అధికారులు డివిజన్ల వారీగా ప్రకటిస్తున్నప్పటికీ వాటిని అవాస్త రూపంలో చూస్తూ వైసిపి ఫేక్ ప్రచారం చేస్తుందని కాశిరెడ్డి అన్నారు. కనిగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూకనిగిరి సబ్ డివిజన్ లో రైతులకు నేటికీ 173.247 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని! సబ్ డివిజన్ పరిధిలో 18.498 మెట్రిక్ టన్నుల విక్రయం ఈనాటికి జరిగిందని,. 6 మండలాల రైతులకు గత నెల రోజులలో 298.915 మెట్రిక్ టన్నుల యూరియా అందించడం జరిగిందని తెలిపారు.. %ూా% మార్క్ ఫెడ్ కు 210.075 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అని అధికారులు తెలిపిన వాటిక అనుగుణంగా నిల్వలు ఉన్నప్పటికీ వైసీపీ ఫేక్ ప్రచారాలు చేస్తుందని, వాస్తవాలు తెలుసుకొని అబద్ధపు ప్రచారాలుమానుకోవాలని తెలిపారు . సమావేశంలో పాల్గొన్న కనిగిరి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ మాట్లాడుతూ సూపర్ 6 %-% సూపర్ హిట్ రేపు జరగబోయే విజయోత్సవంగురించి వైసిపిభయపెడుతోందనీ , విజయోత్సవం భయం పట్టుకున్న వైసీపీ నాయకులు ఇలా ఫేక్ ప్రచారాలు చేస్తూ నాటకాలు ఆడుతుందని శ్రీనివాస్ తెలిపారు.

మీడియా సమావేశంలో శ్యామల కాశిరెడ్డి, రమా శ్రీనివాస్ లతోపాటు, కనిగిరి పట్టణ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ , కొండ కృష్ణారెడ్డి, పామూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహారావు, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి సిఎస్పురం పార్టీ మండల అధ్యక్షులు బొబ్బూరి రమేష్ పామూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, సేసుకొని పట్టణ అధ్యక్షులు వెంకటాద్రి, కనిగిరి ప్రాథమిక





వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అద్దంకి రంగబాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తమ్మినేని వెంకట్ రెడ్డి, అంజుమాన్ కమిటీ అధ్యక్షులు అహ్మద్, బజాజ్ ఓబుల్ రెడ్డి, ఐ టి డి పి కార్యదర్శి జంషీర్ ఏడవ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ బాల బాబు ప్రభుత్వ వైద్యశాల కమిటీ సభ్యులు రహిమాన్, దా సలపల్లి సర్పంచ్,, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, రోషన్ సంధాని,కూటమి శ్రేణులు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న దాత పోరు కార్యక్రమం

## ఆర్డీవోకు వినతిపత్రం

కావలి,

వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో అన్నదాత పోరు కార్యక్రమం నెల్లూరు జిల్లా కావలిలో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పిలుపుమేరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఆర్ ఎస్ ఆర్ కళ్యాణ మండపం వద్ద వైసీపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఉదయగిరి వైసీపీ ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి విచ్చేసి వైసీపీ నేతలతో కలిసి ఆర్ ఎస్ ఆర్ కళ్యాణ మండపం వద్ద నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి ఆర్డీవో వంశీకృష్ణకు 15 మందితో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో యూరియా మరియు ఎరువుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్నదాతల తరఫున పోరాటం ఉధృతం చేస్తామన్నారు.







## సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ ఏర్పాట్లును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు,

కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో అనంతపురంలో ఈ నెల 10వ తేదీన జరగనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.వి.ఎన్ విజయకుమార్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానితో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పరిశీలించారు..

# ముక్తేశ్వరం ఎస్సీ కాలనీ స్మశాన స్థలాన్ని కబ్జా నుంచి కాపాడండి

### - తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

### ఎస్సీల స్మశాన స్థలాన్ని ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

లింగసముద్రం, మండలంలోని మాలకొండరాయుని పాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని ముక్తేశ్వరం ఎస్సీ కాలనీ స్మశాన స్థలాన్ని ఆక్రమించిన ఒంటెల శ్రీనుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ముక్తేశ్వరం ఎస్సీ కాలనీ వాసులు మంగళవారం కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ ని కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన సబ్ కలెక్టర్ హిమవంశి లింగసముద్రం మండలం తాసిల్దార్ తో ఫోన్లో మాట్లాడి ముక్తేశ్వరం గ్రామాన్ని సందర్శించి స్మశాన స్థలాన్ని సర్వే చేయించి వారంలోగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సబ్ కలెక్టర్ హిమవంశీని కలిసిన వారిలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , గౌడపేరు రత్నం , ఏసోబు , బాలయ్య , సామ్యేలు , కోటేసు , డొక్కా ఆదాము , గౌడపేరు మోషే , రజనీకాంత్ , రమేష్ , మల్లికార్జున , ప్రసాదు , కిరణ్ , సాయికిరణ్ , మోజెస్ , కొర్నేల్ , కొండయ్య , హర్ష , సురేష్ , ఆనందరావు తదితరులు ఉన్నారు.




## ఆదరణ కేంద్రంలో ఉన్న వారికి ఆహార ప్యాకెట్లు పండ్లు పంపిణీ



కావలి:

నియోజకవర్గంలోని బోగోలు మండలంలో ఉన్న ముంగమూరు ఆదరణ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవరాల తిరుపతయ్య కుమారై దేవరాల మంజుల పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మంగమూరు నేషనల్ హైవే పక్కన ఉన్న ఆదరణ కేంద్రంలో ఆరోగ్యం బాగా లేని వారికి భోజనం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గండూరి శ్రీనివాసులు,టి.ఫ్యాట్రీక్,మలతాటి పార్వతమ్మ,సింహాద్రి,బి ఎంఆర్ వీరాభిమాని సెమీ ఉల్లా,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంగం నూతన కమిటీ ఎన్నిక.

హనుమంతుని పాడు : మండల కేంద్రంలోని అధ్యక్షులుభవనిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులుగా బడుగు వెంకటేశ్వర్లు

అధ్యక్షులుగా ధారా నాగార్జున, ఉపాధ్యక్షులుగా దంతెల సామేలు ,కొమ్మల జయరావు ,గూడూరు ఏసు, కటికల విజయ్ ,వీసా బాల వెంకటేశ్వర్లు, గోనాప్రసాద్ కార్యదర్శిగా గూడూరి జాన్ సహాయ కార్యదర్శులుగా, వేసపోవు ప్రభాకర్, గొట్టిముక్కల ,నరసయ్య కోలా యేసు ఎస్ కే సుభాని బేతం యెహోషువ కమిటీ సభ్యులుగా గోన ఆంద్రి ,బేత మోష ,దమ్ము చిన్న వెంకటయ్య ,కొంచెం ప్రభాకర్ కొదమల్ల రవికుమార్ తదితరులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు టి ఆవులయ్య మాట్లాడుతూభవన నిర్మాణ కార్మికులకు అందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న క్లైములు చెల్లించాలని సంక్షేమ బోర్డు పథకాలు నిలిపి చేస్తూ ఇచ్చిన మెమో 12 14 ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 15వ తేదీన రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడిలో హనుమంతునిపాడు మండలంలో ఉన్న భవనిర్మాణ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.



# నేత్రదాన ప్రోత్సాహకులుకు ఘనంగా సత్కారం

కావలి,

సోమవారం రోజున "జిల్లా అంధత్వనివారణ సంస్థ" ఆధ్వర్యంలో 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ముగింపు వేడుకలు %ణవీనూ% సమావేశ కార్యాలయంలో నిర్వహించారు.



నేత్రదాన పక్షోత్సవాలు (ఆగష్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు )ముగింపు కార్యక్రమంలో నేత్రదానం చేసేందుకు దాతల కుటుంబ సభ్యులను ప్రోత్సహిస్తున్న నేత్రదాన ప్రోత్సాహకర్తలు"వాసవి వనిత లెజండ్స్"కావలి అధ్యక్షురాలు దుగ్గిశెట్టి హేమలత,అభయం స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకురాలు ఇల్లింద్ర శ్రీవాణి, %ఎ205ఝ% డిస్ట్రిక్ట్ %=జ% అనుమాలశెట్టి కామాక్షి,కార్నియాలను సేకరించి నేత్రదాన నిధికి అందజేయడంలో చేసిన కృషిని గుర్తించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ వి. సుజాత,డా.ఖాదర్ వలి.జిల్లా పోగ్రాం మేనేజర్ అంధత్వ నివారణ సంస్థ డా యం.శర్వాణిల చేతుల మీదుగా మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో నేత్రదానం మోటివేటర్లు,కార్నియ రికవరిస్ట్ గొల్ల సునీల్ (%+ఎ%) తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ కౌన్సిల్ అనే పదాన్ని దాని చిహ్నాంను ఏ ఇతర సంస్థలు ఎవరూ వినియోగించరాదు

### - ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శి డా.ధీరజ్ కకాడియ.

కనిగిరి




ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనేది 'ప్రెస్ కౌన్సిల్ చట్టం, 1978' కింద ఏర్పాటు చేయబడిన సమాచార %డ% ప్రసార మంత్రిత్వ శాఖ యొక్క చట్టబద్ధమైన సంస్థని,ఇది భారతదేశంలో పత్రికా స్వేచ్ఛను కాపాడటం మరియు వార్తాపత్రికలు మరియు వార్తా సంస్థల ప్రమాణాలను నిర్వహించడం మరియు మెరుగుపరచడం అనే రెండు లక్ష్యాలతో ఏర్పాటు చేయబడిందని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శి డా.ధీరజ్ కకాడియ అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు వ్రాసిన డిఓ లేఖలో తెలియజేశారు.అంతేగాక ప్రెస్ కౌన్సిల్ సెక్రటేరియట్ సూచ్నా భవన్, సీజీవో కాంప్లెక్స్,లోధి రోడ్,న్యూఢిల్లీలో ఉందని దీనికి దాని తరపున పని చేయడానికి ఏ రాష్ట్ర శాఖ లేదా అధికృత/ఏ ఇతర సంస్థ లేదని ఆయన స్పష్టం చేశారు.ఇదే పేరును ఇతర ప్రెస్ సంస్థలు ప్రెస్ కౌన్సిల్ అనే పదాన్ని ఉపయోగించిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు.ఆవిధంగా వినియోగించడం ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యొక్క సంస్థాగత విలువను క్షీణింపజేయడమే కాకుండా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యొక్క ప్రత్యేక డొమైన్ మరియు శీర్షికను కూడా ఉల్లంఘించినట్టు అవుతుందని డా.కకాడియా స్పష్టం చేశారు.

కావున కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా మరే ఇతర సంస్థ అయినా 'ప్రెస్ కౌన్సిల్ ' అనే పదాన్ని ఉపయోగించడం,చిహ్నం మరియు పేర్లు(అనుచిత వినియోగం నివారణ)చట్టం, 1950 లోని ఎంట్రీ 7(%ఊఊ%) తో చదవబడిన సెక్షన్ 3 ను ఉల్లంఘించడమేనని న్యాయ వ్యవహారాల శాఖ అభిప్రాయపడిందని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శి డా.కకాడియా పేర్కొన్నారు. అందువల్ల దేశవ్యాప్తంగా "ప్రెస్ కౌన్సిల్" / లేదా దాని హిందీ సమానమైన "భారతీయ ప్రెస్ పరిషత్ "అనే పేరును ఉపయోగించి ఏదైనా స్థానిక లేదా ప్రభుత్వ సంఘం / సంస్థ యొక్క రిజిస్ట్రేషన్‌ను నిషేధించడానికి లేదా సరిదిద్దడానికి అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శి డా.కకాడియ ఆడిఓ లేఖలో విజ్ఞప్తి చేశారుద

# వైఎస్ఆర్సిపి లో నూర్ భాషా దూదేకుల సంఘం నాయకులకు రాజకీయ పదవులు కల్పించండి.

### ఎ-ఇంచార్జి దద్దాలను కలసిను నియోజకవర్గ అధ్యక్షులు బాజీ



కనిగిరి నియోజకవర్గం, : నియోజకవర్గంలోని నూరు భాష దూదేకుల సంఘ నాయకులకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించాలని నియోజకవర్గం అధ్యక్షులు ప్రొద్దుటూరి బాజీ మంగళవారం కనిగిరిలో వైఎస్ఆర్సిపి కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. దానికి దద్దాల స్పందించి రాజకీయ ప్రాధాన్యతలో భాగంగా వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని బాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వినతి పత్రం ఇచ్చిన వారిలో బాజీ తోపాటు సంఘ నాయకులు రసూల్ తదితరులు పాల్గొన్నారు

# నేకునాంపురం, సింగమనేనిపల్లి గ్రామాలలోపొలం పిలుస్తోంది

వలేటివారిపాలెం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చేపట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతుల సద్విని చేసుకోవాలని వలేటి వారి పాలెం మండల వ్యవసాయ అధికారి కెవి శేషారెడ్డి తెలిపారు. నీకునాంపురం సింగమనేనిపల్లి గ్రామాల పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులందరూ పంటలలో చీడ పీడలు నివారణకు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలన్నారు. యూరియా వాడకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. అధిక మోతాదులో ఎరువులు, పురుగుమందులను వినియోగించరాదన్నారు. ఇలా వాడటం వల్ల తెగుళ్లు అధికమై దిగుబడి తక్కువ అవుతుంది, అలాగే పెట్టుబడి అధికమై లాభాలు తగ్గుతాయి అన్నారు. సేంద్రియ ఎరువుల వినియోగం పెంపొందించి ఆరోగ్యకరమైన పంటలను పెంచాలని సూచించారు. అధిక రసాయన ఎరువుల వాడటం వల్ల కలిగే నష్టాలు వివరించారు. సేంద్రియ ఎరువుల వాడకం పెంపొందించాలని తెలియజేసి రైతులకు ఫ్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ కిట్స్ అందజేశారు. రాబోయే పంటల కాలం కి సరిపడా ఎరువుల నిల్వలు సంబంధిత రైతు సేవా కేంద్రంలో నిల్వ ఉంచడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ కొల్లూరి గోవింద్ గారు, ఐ సి ఆర్ పి సిబ్బంది శివకుమారి, సుశీల, గ్రామ నాయకులు పోకూరు మాల్యాద్రి, డి ఎం ఎం టి రాజా, వి ఆర్ ఓ మస్తాన్, వ్యవసాయ సిబ్బంది రోనీ రేచల్, వంశీకృష్ణ, చరణ్ సాయి పాల్గొన్నారు.

# ఎంపీడీవో ఆఫీసు నందు మండల స్థాయి సమావేశం

దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా దోర్నాల మండలంఈ రోజు అనగా తేది :10.09.2025 న ఎంపీడీఓ ఆఫీస్ నందు మండల స్థాయి యూరియా అవుట్ రీచ్ మరియు బ్లాక్ బర్లీ పొగాకు పంట నిషేధం పై గ్రామస్తాయి అధికారులకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి శ్రీ %ూ%. శ్రీనివాస ప్రసాద్, %ూణ%, హౌసింగ్, ఒంగోలు వారు పాల్గొని %ఎూ%, లకు, పంచాయతీ కార్యదర్సులకు, రైతు సేవా కేంద్రం సిబ్బందికి యూరియా అవుట్ రీచ్




కార్యక్రమం ప్రతి రోజు ప్రతి గ్రామం లో ఉన్న రైతులకు తెలియజేసి, యూరియాఎక్కువ వాడటం వలన వచ్చే నష్టాలను రైతులకు తెలియజేయాలనీ తెలిపారు. అలాగే బ్లాక్ బర్లీ పొగాకు పంట ను ప్రభుత్వం నిషేధం చేసిందని, రైతులు ఎవ్వరు సాగు చేయకూడదని రైతులకు గ్రామమలలో విస్తరంగా ప్రచారం చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ యూరియా కి బదులుగా నానో యూరియా ని రైతులు పంట లకు పై పాటు గా పిచికారీ చేసుకున్నట్లు అయితే పెట్టు బడి ఖర్చు తగ్గించుకోవచస్సాని, అలాగే పర్యావరణ%ూ% కూడా కాపాడుకోవచని, భూ సారా పరీక్షలు ల ఆధారంగా యూరియా వాడుకోవాలని, శాస్త్ర వేతలు తెలిపిన సిఫారసు మేరకు మాత్రమే ఎరువులను, పంటకు అవసరం మేరకు మాత్రమే రైతులు ఎరువులు వాడుకునేలా గ్రామాలలో అవగాహనా క్షల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ %జన%. అశోక్ కుమార్ రెడ్డి, గారు ఎంపీడీఓ %వీ%. నాసారు రెడ్డి, గారూ %దీ%. మస్తాన్ నాయక్ గారు %ణజు% హౌసింగ్ %ూ. ఎ% సురేష్ బాబు గారు, %ూజు% హౌసింగ్ %దీ%. శివ శంకర్ గారు, మండలం లో ని గ్రామ రెవిన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్సులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతలు చేయాల్సింది అన్నదాత పోరు యాత్ర కాదని అన్నదాత దగా యాత్ర

### -కారంపూడి మండల టిడిపి అధ్యక్షుడు గోళ్ళ



కారంపూడి, మండల జర్నలిస్టు ఆర్కే (శుభోదయం న్యూస్): వైసీపీ నేతలు చేయాల్సింది అన్నదాత పోరు యాత్ర కాదని అన్నదాత దగా యాత్ర అని మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో అయిదు సంవత్సరాల పాటు సాగునీటి కాలువలు ఆధునికకరించకుండా అధ్వాన్న స్థితిలో ఉంచితే కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన మొదటి సంవత్సరం లోనే కాలువ ల ఆధునికీకరణ చేసి ఆయకట్టు చివరి భూములకు నీరు సరఫరా చేసి పంటలు కాపాడిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది అని ఆయన అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదు అని ప్రభుత్వం ప్రకటించినా అధికారులు చెప్తున్నా కావాలని ప్రజలను వైసీపీ నేతలు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చొరవతో కేంద్రం కూడా పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్ కు యూరియా సరఫరా చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యి ప్రజలు సంతోషంగా ఉన్నారని వైసీపీ నేతలు మాత్రం ఉనికిని కాపుడుకోవడానికి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ అనేది ముగిసిపోయిన అధ్యాయం అని వారు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు అని ఆయన అన్నారు.

## రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసును సేదించిన డి.ఎస్.పి శ్రావణ్ కుమార్

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు రూరల్ మండలం ఇందిరా కాలనీలో జరిగిన హత్య కేసులో పోలీసులు పురోగతి సాధించారు ఈ కేసుకు సంబంధించి ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు ఈ హత్యకు ఆధిపత్య పోరు వల్ల హత్య జరిగిందని విలేకరుల సమావేశాలు డిఎస్పి శ్రావణ్ కుమార్ వెల్లడించారు. నిందితుల్లో ముగ్గురు పై పాత కేసులు ఉన్నాయని తెలిపారు ఈ కేసుకు ప్రధాన పాత్ర పోషించిన బూరగ నానిఅలియాస్ విజయ సూర్య అలియాస్ విజయ్ అలియాస్ చిన్న నాని అతనికి సహకరించిన సామంతుల అజయ్ సూర్య అలియాస్ బేసి లంకపల్లి బాలకృష్ణ అలియాస్ బాలు సిగిరెడ్డి సుధాకర్ అలియాస్ సుధా ఉగ్గిన షణ్ముఖ వేణుగోపాల్ అలియాస్ వేణు కటారి పూర్ణ చంద్రశేఖర్ లు ఈ కేసులో నిందితులుగా ఉన్నారు అయితే అజయ్ సూర్య అలియాస్ బేసి లంకపల్లి బాలకృష్ణ అలియాస్ బాలు కటారి పూర్ణచంద్రరావు పై ఏలూరు నగరంలోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో రెండో పట్టణ పోలీస్ స్టేషన్లను భీమడోలు పోలీస్ స్టేషన్లను కేసులు ఉన్నాయని ఆయన తెలిపారు నగరంలో ఎవరైనా రౌడీయిజానికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు.



# మొగిలిచర్లలో దారుణ హత్య

### ఒంటరిగా జీవిస్తున్న వ్యక్తిని దారుణంగా హతమార్చిన దుండగులు

లింగసముద్రం కె సురేష్ (శుభోదయం న్యూస్):
లింగసముద్రం మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో మంగళవారం రాత్రి ఆవుల శ్రీను(48) అనే వ్యక్తి దారుణ హత్యకు గురైనాడు. కొన్నేళ్ల క్రితం భార్య చనిపోయి, ఇద్దరు కూతుళ్ళకు పెళ్ళిళ్ళు కావడంతో శీను ఒంటరిగా జీవిస్తున్నాడని స్థానికులు తెలిపారు. మంగళవారం రాత్రి 10 గంటలకు పడుకున్న శీను తెల్లారేసరికి మంచంపై పడుకున్న స్థితిలోనే దారుణ హత్యకు గురై ఉండడాన్ని బంధువులు గుర్తించారు. శ్రీను తలపై బలమైన గాయాలు, రక్తపు చారికలు ఉన్నాయి. కర్రతో కానీ లేక బలమైన ఆయుధంతో కానీ కొట్టి చంపి ఉంటారని కందుకూరు డిఎస్పి బాలసుబ్రహ్మణ్యం అనుమానం వ్యక్తం చేశారు. హంతకులను గుర్తించడం కోసం లింగసముద్రం, వలేటివారిపాలెం ఎస్సైల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హతుడికి ఎలాంటి ఆస్తి తగాదాలు లేవని స్థానికులు చెబుతున్నారు. ఏదైనా అక్రమ సంబంధం వ్యవహారమా.. లేక ఇంకేదైనా ఉందా అన్న కోణంలో పోలీస్ విచారణ సాగుతున్నది.





## ఎన్డీఏ ప్రభుత్వం పేదవారి ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తోంది ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మార్కెట్ యార్డ్ ఆవరణలో గుండె శస్త్రచికిత్స కోసం బాధితురాలికి రూ.2.50 లక్షల ఎల్.ఓ.సి ను ఎమ్మెల్యే అందజేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి ఈ సహాయం అందించడం పట్ల వారు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.
అనంతరం కొయ్యలగూడెం మండలానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు సుమారు రూ.2 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అందజేశారు.
తరువాత కొయ్యలగూడెం స్టేట్ బ్యాంక్ వీధిలో వినాయక చవితి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గణపతి మండపానికి ఎమ్మెల్యే చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజును సత్కరించారు.
ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్, కరాటం ఉమా, టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తోట రవి, దుగ్గిన శ్రీనివాస్, కోన కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రహదారులను నిర్మించండి మహాప్రభు



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ఊటసముద్రం గ్రామం లోని వైఎస్ఆర్ కాలనీలో రహదారి వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు దీనిపై పలుమార్లు కాలనీ వాసులు తీవ్ర నిరసన తెలియచేసారు, వర్షాలు దాటికి పూర్తి గా రవాణా స్తంభించింది. జ్వరాలతో బాధపడుతున్న వారికీ ఆర్ ఎం పి డాక్టర్లు రావాలన్న రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, పిల్లలు స్కూల్ కి వెళ్ళడానికి ఇబ్బందే, పాలు మరియు నిత్యావసరాలు కూ ఇబ్బందే ఎదురుకుంటున్నారు,లి
జిల్లా అధికారులు కలెక్టర్ మరియు ఎమ్మెల్యే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## వ్యవసాయ శాఖ వారి పొలం పిలుస్తుంది కార్యక్రమం




దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య( శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలంఈ రోజు అనగా తేదీ :10.09.2025 న దోర్నాల మండలం లోని కటాకనిపల్లి మరియు రామచేంద్రకోట గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ పాల్గొని రైతులకు యూరియా అవుట్ రీచ్ గురించి మరియు పొగాకు పంటకు బదులుగా ప్రత్యమన్యాయ పంటలు సాగు చేయాలనీ చెప్పడం జరిగింది. అలాగే సాగు చేసిన ప్రతి పంట ఈ పంట డిజిటల్ క్రాప్ సర్వే చేపించికోవాలని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో %ఋఋ% రాజేంద్ర ప్రసాద్ రైతులు పాల్గొన్నారు.



## రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి పొటాష్ వినియోగాన్ని పెంచాలి : ఏవో సంగమేశ్వర్ రెడ్డి

త్రిపురాంతకం మండల రిపోర్టర్ - గుత్తా మూర్తయ్య (శుభోదయం న్యూస్) : త్రిపురాంతకం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంగమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన రైతు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని యూరియా వాడకాన్ని తగ్గించి పొటాష్ వినియోగిస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఎంపీడీవో రాజ్ కుమార్ మాట్లాడుతూ రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు సిద్ధంగా ఉన్నాయని రైతులు ఎవరు కూడా ఆందోళన చందనవసరం లేదని మీ మీ అవసరాన్ని బట్టి ఎరువులు తీసుకు వెళ్ళొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు రైతులు పాల్గొన్నారు

# కళారాధన వకృత్వ పోటీలలో ప్రతిభ చూపిన బాలలు.



వక్తృత్వపు పోటీలో ఉపన్యాసం చేస్తున్న బాలిక



పోటీల్లో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు పోటీల నిర్ణేతలు.

నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ సృజనాత్మక సంస్కృతి సమితి సహకారంతో ఈనెల 1వ తేదీ నుండి నిర్వహిస్తున్న మాతృభూమికి కళార్చన పోటీలలో భాగంగా బుధవారం టౌన్ హాల్ ప్రాంగణంలో జూనియర్, సీనియర్ విభాగాలలో జరిగిన తెలుగు, ఆంగ్లం వక్తృత్వపు పోటీలలో బాలలు చక్కటి ఉపన్యాసాలు ఇచ్చి ప్రతిభ కనబరిచారు. తెలుగులో"విద్యార్థి దశలో చదువుతోపాటు కళలు,క్రీడల ప్రాధాన్యత "అంశంపై, ఆంగ్లంలో "కృత్రిమ మేధ ప్రయోజనాలు, దుష్పరిణామాలు"అన్న అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. జూనియర్, సీనియర్ విభాగాలలో తెలుగు,ఆంగ్ల భాషలలో కలిపి 200 మంది పైగా విద్యార్థులు తమ వక్తృత్వపు ప్రతిభను చాటారు. ఎటువంటి వేదికా భయం లేకుండా,చక్కటి భాషలో,స్పష్టమైన ఉచ్చారణతో విద్యార్థులు చేసిన ప్రసంగాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, సీనియర్ సభ్యులు మేడం చంద్రశేఖర్, కార్యాలయ కార్యదర్శి వెంకటేశ్వర్లు పోటీలను పర్యవేక్షించగా,తెలుగు వక్తృత్వ పోటీలకు నరేంద్ర,కమలాకర్,గోపాల కృష్ణ,నీలకంఠమాచారి, ఆంగ్ల భక్తులతో పోటీలకు అవ్వారు శేషఫణి,సుజాత,మంజుల,చంద్రహాస్ రెడ్డి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.
గురువారం పోటీలు:
ఎన్టీఆర్ పురపాలక సెంటినరీ టౌన్ హాల్ ప్రాంగణంలో సేమ్ పది గంటలకు సామాజిక అంశాలపై చిత్రలేఖనం పోటీలు సబ్ జూనియర్ సీనియర్ విభాగాలలో ఉంటాయి. 12 గంటలకు హిందీలో జూనియర్, సీనియర్ విభాగాలలో "దేశ రక్షణలో సైనికుల త్యాగ నిరతి "అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహిస్తారు.

## హెవీ మోటార్ వెహికల్ డ్రైవర్ ఎంపిక ఇంటర్వ్యూలు విజయవంతంగా పూర్తి.

నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల జిల్లాకు సంబంధించి బుధవారం జిల్లా రవాణా అధికారి కార్యాలయం ఛాంబర్లో హెవీ మోటార్ వెహికల్ డ్రైవర్ పోస్టుల ఇంటర్వ్యూలు విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి కే.తులసీదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూలను జిల్లా రవాణా అధికారి, నంద్యాల ఆర్టీసీ డిపో మేనేజర్, డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్, ఆఫీస్ సూపరింటెండెంట్ (నంద్యాల డిపో), ఎస్సి కార్పొరేషన్ కర్నూలు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 14 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 12 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. వారిలో 10 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో ఒక మహిళా అభ్యర్థి ఉన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ సీనియారిటీ మరియు వయస్సు ప్రమాణాల ఆధారంగా ఎంపిక జరిగిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి శివశంకర్ రెడ్డి, ఆర్టీసీ డిఎం వినయ్ కుమార్, డ్రైవింగ్ స్కూల్ ఇన్స్ట్రక్టర్ ఏ సుధాకర్ ఎస్సీ కార్పొరేషన్ ఈవో ఎం విజయలక్ష్మి, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌తో ఆత్మీయ కలయిక

బాపట్ల జిల్లా,(శుభోదయం న్యూస్): సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా పి.వెంకట్రమణ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకట మురళి ని మర్యాద పూర్వకంగా కలసి పూల బొకె అందజేశారు.



# దొరను ఢీకొన్న ధీర. ఐలమ్మ ఆ మహాతల్లికి ఘన నివాళులు

## - బీసీ బడుగు బలహీన వర్గాలు సంక్షేమ సంఘం నాయకులు

బాపట్ల జిల్లా: (శుభోదయం న్యూస్): జై గౌడ ఉద్యమ నాయకులు, ఈ సందర్భంగా మురళి గౌడ్ మాట్లాడుతూ,వంగి దండాలు పెట్టే రోజుల్లో సివంగిలా గర్జించింది. ఆమె కొంగు నడుముకు చుడితే దొరతనం తోకముడిచింది. ఆమె కొడవలి చేతబడితే పీడితజనం కదలిలా తరలివచ్చారు.లి ఆడదని అలుసుగా చూసిన కంట్లో నలుసు అయింది. ఆమె తెగింపుతోనే వెట్టిచాకిరీ ముగింపునకు వచ్చింది. దొరను ఢీకొన్న ధీర. నడీడులో గడీలను గడగడలాడించింది. ఎత్తిపట్టిన చేతిలో ఎర్రజెండా అయింది. ఆమె ఎవరో కాదు వీరనారి చాకలి ఐలమ్మ. ఆశయమే ఆశగా శ్వాసించింది.సాహసంతోనే సహవాసం చేసింది. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగి పోరులో మమేకమైంది. భూమిలేకపోతే జిందగీ లేదని రక్తతర్పణం చేసిన బందగి దారిలో నడిచింది. పోరుదారిలో అయినవాళ్లను పోగొట్టుకొని అందరికీ అయినదానిలా నిలిచింది. అన్నారు అదే విధంగా జై గౌడ్ ఉద్యమ రాష్ట్ర అధ్యక్షులు చిట్టి బొమ్మ కిషోర్ గౌడ్ మాట్లాడుతూ సంగంల చేరితే సంగతి చెప్తానన్న దొరకు ఏ గతీ లేకుండా చేసింది. 'బాంచెన్ నీ కాల్మొక్తా' అన్న జనం చేత బందూకు చేతబట్టించింది. వెట్టిచాకిరీ చేసేవారు అలగా జనం కాదు, సహస్రవృత్తులు చేసే సకలజనం అని చాటి చెప్పింది. 1895లో సద్దుల బతుకమ్మ నాడు బట్టలుతికే రజక దంపతులు ఓరుగంటి మల్లమ్మ, సాయిలు నాలుగో సంతానంగా జన్మించింది ఐలమ్మ. తల్లిదండ్రులది ఉమ్మడి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం. తన 11 ఏట పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో లగ్గమైంది. ఆమెకు ఐదుగురు కొడుకులు, ఒక కూతురు. దొర ఇంట ఊడిగం, ఊరిజనం బట్టల ఉతుకుడు. ఇదే వారి జీవనాధారం. దీంతో కుటుంబం గడవడం గగనమయ్యేది. ఎదిగి వచ్చిన కొడుకులతో ఎవసాయం చేయాలనుకుంది. పాలకుర్తికి పక్కనే ఉన్న మల్లంపల్లి దొర కుటుంబానికి చెందిన ఉత్తంరాజు జయప్రదాదేవి వద్ద 40 ఎకరాల భూమిని మఖ్తె(కౌలు)కు తీసుకుంది. అదే విస్నూరు దేశ్‌ముఖ్ రాపాక రామచంద్రారెడ్డికి కంటగింపు అయింది. తనకు వ్యవసాయమే ముఖ్యమని, దొర గడీలో వెట్టిచేయను పో అని గట్టిగా చెప్పింది. అప్పుడే వెట్టిగొట్టాలు చేయవద్దని పిలుపునిచ్చిన ఆంధ్రమహాసభ(సంగం)లో 1944లో చేరింది.కష్టజీవులను చేరదీసి కట్టుబాట్లను సవాల్ చేసింది. ఆడది ముందుబడి తన ఆధిపత్యాన్ని వెనుకబడేసిందని రామచంద్రారెడ్డి రగిలిపోయాడు. దీంతో ఐలమ్మపై దొర కక్ష పెంచుకున్నాడు. కౌలుకు తీసుకున్న భూమిలో కాపుకొచ్చిన పంటను కాజేయాలని పన్నాగం పన్నాడు. గూండాలను పురమాయించారు. ఐలమ్మ సంగపోళ్ల అండతో గూండాలను తరిమికొట్టి తన పంటను ఒడుపుగా ఇంటికి చేర్చింది. 'అప్పుడు ఐలమ్మ అడ్డం తిరిగి కొంగునడుముకు చుట్టి కొడవలి చేతబట్టి సివంగి వోలె గర్జించిన తీరు నా కళ్లలో ఇప్పటికీ కదలాడుతోంది' అని లితెలంగాణ సాయుధ పోరాట యోధుడు భీంరెడ్డి నర్సింహారెడ్డి తన ఆత్మకథ 'భూమిక'లో రాసుకున్నాడు. ఐలమ్మ పోరాటక్రమంలో ఓ కొడుకును పోగొట్టుకుంది. మరో ఇద్దరు కొడుకులు, భర్త జైలు పాలయ్యారు. నల్లగొండలోని జైలులో వారిని కలిసేందుకు ఐలమ్మ ఒంటరిగా 100 కిలోమీటర్లు కాలినడకన వెళ్లి వచ్చేది.ఆ మగువ తెగువ.. దిగువ జనానికి స్ఫూర్తి,ఐలమ్మ తెగువ..సామాజికంగా దిగువ ఉన్న జనానికి ప్రేరణ, స్ఫూర్తినిచ్చింది. పల్లెపల్లెన ఉద్యమం అలలు అలలుగా ఎగిసిపడింది. పల్లెపట్టున దొరపట్టు తప్పింది. బందగి



రక్త తర్పణంతో ఎరుపెక్కిన పోరుజెండా, ఐలమ్మ సాహసంతో సాయుధపోరు దారి చూపింది. ఐలమ్మను గడీకి పిలిపించుకొని.'నిన్ను ఇక్కడ చంపితే దిక్కెవరు' అని ప్రశ్నించిన దొరకు ఖతర్నాక్ జవాబిచ్చింది. 'నీకు ఒక్కడే కొడుకు, నాకు నలుగురు కొడుకులు. నన్ను చంపితే నా కొడుకులు నిన్ను బత్కనీయరు. నీ గడీల గడ్డి మొలస్తది' అని హెచ్చరించింది. ఐలమ్మ అన్నట్లే గడీల గడ్డిమొలిచింది.దొరల ఆధిపత్యం నేలమట్టమైంది. నైజాం వ్యతిరేక పోరాటానికి ఊపిరిలూదిన ఐలమ్మ 1985 సెప్టెంబర్ 10న ఊపిరి వదిలింది. అన్నారు అనంతరం ఐలమ్మకు ఘన నివాళులర్పించారు, జోహార్ ఐలమ్మకు జోహార్.



# ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం

దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలపెద్ద దోర్నాల నందు 9వ తరగతి చదువుతున్నటువంటి జమ్మి దోర్నాల గ్రామానికి చెందిన పులుకూరి పవన్ కుమార్ అనే విద్యార్థి ఇటీవల సెలవు రోజుల్లో చిన్న గుడిపాడు చెరువులో ఈతకు వెళ్లి దురదృష్టవశాత్తు మరణించడం జరిగింది

ఈ సంఘటన పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పల్లెకోన ప్రసన్నతాంజలి గారు మరియు సిబ్బంది పవన్ కుమార్ కుటుంబానికి సంతాపం తెలియజేశారు

పవన్ కుమార్ తండ్రి చాలా కాలం క్రితం మరణించారు

పవన్ కుమార్ యొక్క తల్లికి కంటిచూపు సరిగ్గా లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతోంది పేదరికంలో చాలా అవస్థలు పడుతున్నారు

అందువల్ల వారి కుటుంబానికి తమ వంతు సాయంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల పెద్దదోర్నాల స్టాఫ్ ఇతోధికంగా సహాయం చేయుటకు ముందుకు వచ్చారు. అందరూ కలిసి 31,000 లను పవన్ కుమార్ యొక్క తల్లికి ఈరోజు అనగా 10-09-2025 బుధవారం నాడు అందజేశారు

# ఎరువులు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ అమ్ముతే డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటాం

## - స్పెషల్ ఆఫీసర్ పి జోసఫ్ కుమార్



త్రిపురాంతకం మండల రిపోర్టర్ - గుత్తా మూర్తయ్య (శుభోదయం న్యూస్) : త్రిపురాంతకం మండలంలో ఎరువుల డీలర్లుకు ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ పి. జోసఫ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే డీలర్లు ఎక్కువ ధరకు యూరియా అమ్మిన, బ్లాక్ మార్కెట్లో యూరియాను తరలించిన వారి మీద చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కృష్ణమోహన్ ఎంపీడీవో రాజ్ కుమార్ మండల వ్యవసాయ అధికారి సంగమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి సంబంధించిన పలు విషయాలను రైతులకు తెలియజేసిన సింగల్ విండో చైర్మన్ వెంకటరెడ్డి

సిఎస్పురం మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్)

సింగల్ విండో చైర్మన్ చెరుకుంపల్లి వెంకటరెడ్డి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బండారు వెంకట రమణ ఆధ్వర్యంలో గౌరవ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ యారవ రమాశ్రీనివాస్ ఆదేశాల మేరకు సి.ఎస్.పురం మండలం, సి.ఎస్.పురం గ్రామంలో రైతు సేవా కేంద్రం లో వ్యవసాయానికి సంబంధించి పలు విషయాల్లో కూలంకుషంగా చేర్చించటం జరిగింది. దానిలో భాగంగా ముక్యంగా ఇక్రాఫ్ట్, పంట ఇన్సూరెన్స్, సాయిల్ టెస్ట్, ఆర్ ఎస్ కె కేంద్రాలకు రానున్న యూరియా గురించి మరియు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిద్దాం నానో ఎరువులను వాడదాం అనే విషయాలపైనా చర్చించడం జరిగింది. ప్రధానంగా ఈ క్రాఫ్ట్ వేగవంతం చేయాలనీ వీలైనంత త్వరగా పూర్తి చేయాలనీ అధికారులకి సూచించటం జరిగింది. ఈ కార్యక్రమం లో సి.ఎస్.పురంమండల వ్యవసాయ అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించిన స్పెషల్ ఆఫీసర్ పి నారాయణ పి నారాయణ

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ ( శుభోదయం న్యూస్): శ్రీయుత ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.ఆర్.డి.ఏ మరియు మండల స్పెషల్ ఆఫీసర్ గారైన పి నారాయణ గారు ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి అధికారుల కోఆర్డినేషన్ సమావేశమునకు హాజరైనారు. ఈ సమీక్షలో ఐసిడిఎస్,ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్, ఉపాధి,వెలుగు మరియు విద్య మొదలగు విషయములపై సమీక్ష నిర్వహించినారు. ఈ కార్యక్రమం నందు ఇన్చార్జి ఎంపిడిఓ కె.సుందర్రామయ్య గారు సంబంధిత మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.





# అండర్ 17 చెస్ విన్నర్ శ్రీ శారద స్కూల్ విద్యార్థిని మధు శ్రీ

ములకలచెరువు, శుభోదయం న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 స్కూల్ గేమ్స్ సెక్షన్ మొలకలచెరువు డివిజన్లో చెస్ లో శ్రీ శారద హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని మధు శ్రీ విన్నర్ గా నిలిచిందని పాఠశాల కరస్పాండెంట్ సనత్ కుమార్ తెలిపారు. బుధవారం స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ ములకలచెరువు లోని మోడల్ స్కూల్ లో జరిగాయి. ఈ సెలెక్షన్స్ లో చెస్ పోటీలో మధు శ్రీ విన్నర్ గా నిలిచింది. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు కే నజీర్ మాట్లాడుతూ మా విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలలో కూడా బాగా రాణిస్తున్నారని, దానికోసం మేము రోజు ప్రాక్టీస్ చేపిస్తున్నామని, తెలిపారు. కార్యక్రమంలో ఆక్స ఫర్డ్ పి ఈ టి మురళి పాల్గొన్నారు.

# మాతృ,శిశు మరణాలు నివారించాలి

కావలి, మంగళవారం రోజున ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకములో బాగంగా డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ, సర్వాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో గర్భవతులకు, బాలింతలకు వైద్య శిబిరం జరిగింది.ప్రాథమిక అరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పి.ప్రతిమ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా మాతృ మరణాలు, శిశు మరణాలు నివారించవచ్చని, గర్భవతులు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, రక్తహీనత లేకుండా చూచుకోవాలని, గర్భవతులు ఆరోగ్యవంతమైన బిడ్డకి జన్మనివ్వాలని, తల్లి బిడ్డ ఆరోగ్య సంరక్షణే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు.తదుపరి డాక్టర్ రామ్ సెంటర్, విశ్వోదయ వారు కాల్సియం ఐరన్ పొలిక్ సిరప్లు పంపిణీచేశారు.ఈకార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ముడిగండ్ల మాలకొండారెడ్డి, ఎం.పి.హెచ్.యస్ శాంతమ్మ, ఎ.యన్.యం.లు, ఆషాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కేంద్రాన్ని పరిశీలించిన మండల స్పెషల్ ఆఫీసర్ పి నారాయణ




పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం బోట్ల గూడూరు గ్రామ రైతు కేంద్రాన్ని పామూరు మండల స్పెషల్ ఆఫీసర్ పి నారాయణ పరిశీలించారు విచక్షణ రహితంగా రసాయన ఎరువు వాడకం వల్ల సారవంతమైన భూమి సాగుకు పనికిరాకుండా పోతుందని తెలియజేశారు ఏవో టి అబ్రహం లింకన్ మాట్లాడుతూ నానో ఎరువుల వాడకాన్ని రైతులు అవలంబించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుందరయ్య, ఎమ్మార్వో వాసుదేవరా, వ్యవసాయ సహాయకులు సుస్మిత, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం చేసిన టిడిపి నాయకులు నల్లబోతుల వెంకటేశ్వర్లు



పామూరు, శుభోదయం న్యూస్: మండలం ఇనిమెర్ల గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చనిపోయిన అములూరి ఆనంద్ రావు, కుటుంబాన్ని పరామర్శించి ఎత్తుబడి ఖర్చులకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. పెద్ద మనసుతో ముందుకొచ్చిన నల్లబోతుల వెంకటేశ్వర్లు కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, గ్రామ కమిటీ ఉపా అధ్యక్షులు ఓబుళపురం వినోద్, ఎస్ఎస్సి ల్ అములూరి రవికుమార్, కోనేటి గురుబ్రహ్మం, అములూరి దేవసాయం, అములూరి యేసు, పోలిచర్ల సుభాష్, ఓబుళపురం ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ విద్యాలయానికి ఫ్యాన్లు బహుకరించిన ఎస్ఐ వెంకటేశ్వర నాయక్

సి ఎస్ పురం మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని స్థానిక ఎస్సై వెంకటేశ్వర నాయక్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని విద్యార్థినీల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏడు ఫ్యాన్లు, 10 చార్జింగ్ బల్బులను ప్రిన్సిపాల్ షేక్ రేష్మకు అందజేశారు.విద్యాలయ ప్రిన్సిపాల్ షేక్ రేష్మ , సిబ్బంది ఎస్సై వెంకటేశ్వర నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినీలు కూడా ఎస్ఐ చేసిన సహాయానికి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులకు మంచి సౌకర్యాలు కల్పించడమే తన ఉద్దేశమని, చదువుతో పాటు వసతులు అందిస్తేనే వారి భవిష్యత్తు మెరుగవుతుందనీ, అందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు చేయూత అందించాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినిలకు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు ఆధునిక సాంకేతిక యుగములో ఇంటర్నెట్ వాడకం పెరుగుతున్న తరుణంలో సైబర్ నేరగాళ్లు అమాయకులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు వాట్సప్ లో తెలియని లింకులు క్లిక్ చేయడం , వ్యక్తిగత వివరాలు పంచుకోవడం, అనుమానస్పద ఫోన్ కాల్స్ కు స్పందించడం వంటి వల్ల పెద్ద నష్టాలు వాటిలో ప్రమాదం ఉందని అన్నారు విద్యార్థినిలు సోషల్ మీడియాలో జాగ్రత్తగా ఉండాలని ఏ సమస్య వచ్చినా విద్యాలయ సిబ్బందికి, తల్లిదండ్రులకు లేదా పోలీస్ అధికారులకు తప్పనిసరిగా తెలియజేయాలని సూచించారు సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ, అప్రమత్తతతో ముందుకు సాగితేనే సురక్షితమైన సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, జర్నలిస్ట్ సంగిశెట్టి పీరయ్య నాయుడు, విద్యాలయ సిబ్బంది , విద్యార్థినీలు పాల్గొన్నారు



# సీతారాం ఏచూరి ఆశయాల కోసం ప్రతి కార్యకర్త పని చేయాలి

## -సిపిఎం జిల్లా నాయకులు సయ్యద్ హనీఫ్



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): సిపిఎం జాతీయ నాయకులు సీతారాం ఏచూరి ఆశయాల కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ పిలుపునిచ్చారు. సీతారాం ఏచూరి వర్ధంతి సభ పప్పు వెంకోబ్ రావు మీటింగ్ హాల్లో సయ్యద్ గౌస్ బాషా అధ్యక్షతన జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు షేక్ అల్లా బాక్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చుకున్నది ప్రజలందరూ ఐక్యంగా ఉండటం కోసం అన్నారు. కుల మతాలను రెచ్చగొట్టేందుకు బిజెపి కుట్ర అన్నారు. మన దేశాన్ని తరువాత చైనాకు స్వాతంత్రం వచ్చిందని ఆ దేశం ఒకే మతం దేశ ప్రజల ఐక్యత వలన ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. భారతదేశంలో పెట్టుబడి దారుల కొమ్ము కాస్తూ పేద ప్రజలపై బారాల మోపడం వలన అభివృద్ధి చెందడం లేదన్నారు.సీతారామ ఏచూరి విద్యార్థి దశ నుండి ఉద్యమాల్లో పనిచేసి అంతర్జాతీయ రాజకీయాల స్థాయికి ఎదిగిన ,పెట్టుబడి దాతులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమానికి కే మాల్యాద్రి ఊసా వెంకటేశ్వర్లు, వీరనారాయణ, శంకర్, మహాపీరా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షమీ,ధనలక్ష్మి, మదారమ్మ, రమీజ , కాదు ఉనీషా,పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

## -విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, చేరాల వంశీ



మంచిర్యాల జిల్లా, (శుభోదయం న్యూస్):
పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ని వెంటనే విడుదల చేయాలని కోరుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక – టివియువి, జాతీయ విద్యార్థి సమైక్య – జెవిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ప్లకార్డ్లతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్, జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్కాలర్షిప్లు విడుదల చేయాలని, సంవత్సరాల తరబడి స్కాలర్షిప్ విడుదల చేయకపోవడం వల్ల ఎంతో మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, అమాయకులైనటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలు పేదరికంతో ఉండడం వల్ల స్కాలర్షిప్ పై ఆధారపడి చదువుకుంటున్నారని, వారికి సమయ కాలంలో స్కాలర్షిప్ పడకపోవడం వల్ల కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు చేస్తున్నాయని, స్కాలర్షిప్ పడలేదు కాబట్టి ఫీజులు కడితేనే మీ యొక్క సర్టిఫికెట్లు ఇస్తామని ఆంక్షలు పెట్టి విద్యార్థులను తీవ్ర ఇబ్బందుకు గురిచేస్తున్నాయని, అంతే కాకుండా రెక్కాడితే కానీ డొక్కాడని పేద, మధ్యతరగతి కుటుంబీకులైనటువంటి విద్యార్థులు ఫీజులు కట్టలేక చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు ఎన్నిసార్లు మొరలు పెట్టుకున్న స్పందించకపోగా కనీసం విద్యార్థుల వంక చూడడం కూడా చూడడం లేదని అన్నారు, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లను విడుదలకు చేయకపోతే రాష్ట్ర కమిటీలుగా విద్యార్థులను కలుపుకొని రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివ శంకర వర ప్రసాద్, బచ్చలి నాగరాజు, తిరుపతి, తుల సింధుజ, దివ్య, సువర్ణ మరియు తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులని సన్మానించిన గద్వాల జిల్లా స్వేరోస్ కమిటీ నాయకులు

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్
(శుభోదయం న్యూస్) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులగా గుర్తించిన వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.జిల్లా ఉపాధ్యాయులుగా గుర్తించిన వారు మన స్వేరోస్ కావడం చాలా సంతోషంగా ఉంది అని జిల్లా స్వేరోస్ నాయకులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. మహనీయ ఆలోచన విధానాలు కలిగి భవిష్యత్ లో ఇంకా గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది అదేవిధంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సురేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించడం గుర్తించిన నల్లబోతుల కరుణకార్ సార్ కి కూడా ఇద్దరికీ శుభాకాంక్షలు తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర మెంబర్ దేవన్న గౌరవ అధ్యక్షులు అంజి సీనియర్ స్వేరో వేమన మరియు స్వేరోస్ జిల్లా అధ్యక్షులు బండారి సునంద్ ఉపాధ్యక్షులు రఫి
మరియు టీచర్ యువరాజు, మధు టీచర్, ఆనంద్ ముని మౌర్య స్వేరో, తదితరులు పాల్గొనడం జరిగింది

# తెలంగాణ అంబెద్కర్ సంఘం మండల ఉపాధ్యక్షుడు రాజీనామ



మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):తెలంగాణ అంబెద్కర్ సంఘం మండల ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్న ట్లు బానాల సతీష్ బుధవారం ఓ ప్రకట నలో తెలిపారు. మంగపేట మండల కేంద్రంలోని అంబే ద్కర్ భవనం 2025 సెప్టెంబర్ 2 న తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల కమిటీ ఏర్పాటు చేసి ఆ క మిటీలో మండల ఉ పాధ్యక్షునిగ బాణాల సతీష్ అనే నాకు పదవి ఇచ్చారు కానీ ఆ మండల కమిటీ ఆ సంఘం రాష్ట్ర అద్య క్షులు ఏర్పుల శ్రీహరి అనుమతి లేకుండా వేయడంతో ఆ సం ఘంలో పని చేస్తే క్రి మినల్ చర్యలు తీసు కోవటం జరుగుతుం దని రాష్ట్ర కమిటి తె లిపినందున నా ఉ పాధ్యక్ష పదవికి రాజీ నామా చేస్తూ నాకు తెలంగాణ అంబేద్క ర్ సంఘం కమిటీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు!!

## నివాళులు అర్పించిన..జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ





గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్
(శుభోదయం న్యూస్) : భూమికోసం,భుక్తికోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటాన్నికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, జమ్మిచేడు ఆనంద్, పులిపాటి వెంకటేష్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,మాల శ్రీనివాసులు,జమ్మిచేడు సురేష్,ఏకే.వెంకటన్న,సుల్తాన్ పురం మాజీ సర్పంచ్ రాజు,మ్యదం రామకృష్ణ,రాము యాదవ్,ఓబులోనిపల్లి పరుశరాముడు,గోవింద్, తిమ్మరెడ్డి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన నాయకులు



జుక్కల్ ఆర్సి ప్రతినిధి సయ్యద్ అతిక్, సెప్టెంబర్ 10 (శుభోదయం న్యూస్):
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, రజక సంఘం నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ తెగువను, పోరాట పటిమను ప్రపంచానికి చాకలి ఐలమ్మను స్మరించుకుందామన్నారు. వారు చూపిన బాటలో నడుస్తూ తెలంగాణ మహిళలను శక్తిమంతులుగా చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కతనిశ్చయంతో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగాధర్, గోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సాయిని బస్వరాజ్, కొండ్ర బాలకృష్ణ, నాగేష్, రాజు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్, సెప్టెంబర్ 10 (శుభోదయం న్యూస్):
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం పెద్ద ఎక్లరా గ్రామ జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న హెడ్మాస్టర్ నాగయ్య ను బుధవారం మద్నూర్ సొసైటీ చైర్మన్ సన్మానించి అభినందించారు.ఆయన మాట్లాడుతూ... ఉత్తమ ఉపా ధ్యాయులుగా ఎంపిక కావడం గర్వకారణమని, వారిపై మ రింత బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు మ రింత శ్రద్ధగా విద్యా బుద్ధులు చెప్పాలని సూచించారు. ఇందులో అశోక్ అప్ప మెరిగే పండరి ఉపాధ్యాయులు ఉన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

## - ఎలమంచిలి శ్రీనివాసరావు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో బుధవారం రోజున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు శ్రీ ఎలమంచిలి శ్రీనివాసరావు గారు సందర్శించారు. డాక్టర్ బాలకృష్ణ మరియు కార్యకర్తలను కలిసి మాట్లాడారు. ఎవరైన సరే బాన్సువాడ నియోజక వర్గంలో రాజకీయంగా ఎదుర్కొనలేక తమ కార్యకర్తలపై రౌడీయిజం చేసిన, వారిని భయ బ్రాంతులకు గురి చేసిన సహించేది లేదని, అవసరమైతే ఎక్కడికిన వెళ్లడానికి తాము సిద్ధమేనని, నియోజక వర్గంలో బిఆర్ఎస్ ప్రతి కార్యకర్తకు ఎటువంటి హాని జరుగకుండా అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలకృష్ణ, కొర్రి శివకుమార్ యాదవ్, గుడికొండ సుభాష్, నారం శ్రీనివాస్, గంగప్ప, సాయిలు యాదవ్, మాజీ వార్డు సభ్యులు కుమ్మరి గంగాధర్, మేకల నవీన్, సాయి, రమేష్, కటిక హుసేన్ తదితరులు ఉన్నారు

# బాధితులకు అండగా ఇన్ఫోసిస్ ఫౌండేషన్.



బీర్కూరు, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):ఆగస్టు మాసంలో కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల పాక్షికంగా మరియు పూర్తిగా ఇండ్లు కోల్పోయిన బాధితులకు రామకృష్ణ మిషన్ బేలూరు మట్, వెస్ట్ బెంగాల్ మరియు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం బీర్కూరు గ్రామంలో (10) మంది బాధితులకు నిత్యవసర సరుకులను ఏ ఒక్కొక్క కిట్టు సుమారు విలువ రూ.3125/. బి విలువగల కిట్లను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే సాయి భుజంగరావు, ఎంపీడీవో మహబూబ్, సూపరింటెంట్ భాను ప్రకాష్ నయాబ్ తాసిల్దార్ రవికుమార్, గిర్దవర్ విజయ్ కుమార్, ఎంపీ ఎస్ఓ వెంకటరమణ, గ్రామ కార్యదర్శి గంగారాం మరియు బీర్కూర్ మండల మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు

# అట్టాసంగా నూతన ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభం



జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్, సెప్టెంబర్ 10(శుభోదయం న్యూస్):
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని రాజుల గ్రామంలో బుధవారం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ జి టి యు రాష్ట్ర సెక్రెటరీ విజయ పటేల్ , పి ఆర్ టి యు బిచ్కుంద మండలం ప్రధాన కార్యదర్శి ఇర్షాద్ అలీ, బిచ్కుంద మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజయ్ పటేల్ రాజుల మాజీ సర్పంచ్ చంద్రభాగ అశోక్, మాజీ ఉపసర్పంచ్ హనుమంతరావు, రాజుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాంబాయి, శైలజ గ్రామస్తులు పాల్గొన్నారు.